నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 19 డిసెంబర్ 2024 15 పేజీలు

# పనిష్మెంట్ కాదు
# పరివర్తనే లక్ష్యం



- పోలీసు శాఖలో నూతన ఒరవడికి శ్రీకారం
- వినూత్న రీతిలో దూసుకెళ్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- నేర ప్రవృత్తిని పెంచే మూల కారణాలపై దృష్టి
- మహిళల భద్రతకు పెద్దపీట
- షీటీంలతో ఆకతాయిల ఆటకట్టు
- సైబర్ నేరాల అదుపుకు ప్రాధాన్యత
- మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల అదుపునకు కఠిన చర్యలు

సూర్య, రాజన్న సిరిసిల్ల.

పనిష్మెంట్ కాదు పరివర్తనే లక్ష్యం అంటూ పోలీసు శాఖలో నూతన ఒరబడికి శ్రీకారం చుట్టారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటినుండి తనదైన శైలిలో వినూత్న రీతిలో దూసుకెళ్తున్నారు.

2లో





## పశుగణనను పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- పశు వైద్య కేంద్రం తనిఖీ

సూర్య, మెట్‌పల్లి:- 2లో



## వేములవాడలో కలకలం..

- వ్యక్తి దారుణ హత్య

సూర్య, వేములవాడ

వేములవాడ పట్టణంలో బుధవారం వ్యక్తి దారుణ హత్య ఒక్కసారిగా కలకలం రేపింది. వివరల్లోకెళితే కోరుట్ల రహదారిలో కోనాయిపల్లి వద్దా (మిగతా 2లో)





## పూడూరులో దారుణం

- పెద్ది రాజశేఖర్‌ను హత్య చేసిన కుటుంబ సభ్యులు
- తాగి వేధిస్తున్నాడని కొట్టి చంపినట్లు అనుమానిస్తున్న స్థానికులు
- విచారణ చేపట్టిన పోలీసులు

సూర్య, కొడిమ్యాల 2లో



### రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్
## నిధులు మంజూరు చేయండి

- కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన గడ్కరీ
- మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరిన బండి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి 2లో



# పనిష్మెంట్ కాదు - పరివర్తనే లక్ష్యం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



నేరం జరిగాక నేరస్తులను పట్టుకొని చట్టానికి అప్పగించడం పోలీసుల బాధ్యత. అయితే అసలు నేరమే జరగకుండా సమాజంలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేపట్టిన ఎన్నో కార్యక్రమాలు పోలీసు శాఖలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. పైరవీలకు దూరంగా ఉంటూ బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ పనితీరు ప్రజల మన్ననలు అందుకుంటోంది. ఒకవైపు నేరగాళ్లకు సింహస్వప్నంలా వ్యవహరిస్తూనే మరోవైపు నేర ప్రవృత్తిని పెంచే అనేక సామాజిక రుగ్మతలను రూపుమాపే దిశగా దృష్టి సారించారు.

**- యువతలో మార్పే లక్ష్యంగా కార్యక్రమాల రూపకల్పన**

నిరుద్యోగం,ఆర్థిక అసమానతలే నేరాలకు కారణం అన్న విషయాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ యువతలో మార్పే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను రూపొందించారు. విద్యార్థులు యువకులను సన్మార్గంలో నడిపిస్తే నేరాల శాతాన్ని అరికట్ట వచ్చని గుర్తించిన ఆయన యువకులకు స్వయం ఉపాధి దిశగా శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఏసీ మెకానిక్, సీసీటీవీ రిపేరింగ్,ఇన్స్టాలేషన్ లాంటి కోర్సులపై యువతకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించారు. చదువుకున్న యువత గ్రామాలలో నిరుద్యోగులుగా ఉంటూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారన్న విషయాన్ని గమనించి గ్రామీణ ప్రాంతాలలో జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం ద్వారా యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలను విస్తృతం చేశారు. శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని బలంగా విశ్వసించిన ఎస్పీ అఖిల్ మహాజన్ 'దోస్తీ మీట్' పేరుతో గ్రామీణ యువతి, యువకులకు ప్రత్యేకంగా క్రీడా పోటీలు ఏర్పాటు చేసి పోలీసు శాఖను ప్రజలతో, యువకులతో మమేకం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మెగా మెడికల్ క్యాంపులో నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు.

**- శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామీణ స్థాయిలో విలేజ్ పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి గ్రామంలో పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా స్థాయిలో ఏ చిన్న నేరం జరిగినా వెంటనే పోలీసు శాఖ స్పందించేలా పటిష్టమైన నెట్వర్క్ రూపొందించారు. గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను అదుపు చేసే దిశగా పోలీసు అధికారులను ప్రోత్సహించారు.

**- మహిళల భద్రతకు పెద్దపీట- షీ టీం తో ఆకతాయిల ఆటకట్టు.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు విద్యార్థినిల భద్రతకు పోలీస్ శాఖలో పెద్దపీట వేశారు. షీ టీంల ఏర్పాటు ద్వారా జిల్లాలో మహిళలపై వేధింపులకు పాల్పడే ఆకతాయిల ఆట కట్టించారు. ప్రతి కళాశాల, పాఠశాలలతోపాటు మహిళలు పనిచేసే ప్రదేశాలలో షీ టీం ప్రాధాన్యతను ఎప్పటికప్పుడు వివరించి మహిళలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఎలాంటి వేధింపులు ఎదురయినా తాము అండగా ఉంటాం అన్న భరోసాను జిల్లాలోని మహిళలకు కల్పించారు. మహిళల్లో భరోసా నింపేందుకు 'పోలీసు అక్క' పేరుతో ఇటీవల ప్రారంభించిన కార్యక్రమం ప్రజల మన్ననల అద్దుకుంటుంది.మరోవైపు ఆధునిక యుగంలో పెరిగిపోయిన సైబర్ నేరాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు విద్యార్థిని,విద్యార్థులకు సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు.

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్ లను గుర్తించి బారికేడ్ లను ఏర్పాటు చేయడంతో పాటు వర్చువల్ పోలీస్ 3డి కటౌట్లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారు. మరోవైపు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను విస్తృతంగా చేపట్టడం ద్వారా మద్యం తాగి వాహనాలు నడిపే వారిని అదుపు చేస్తున్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థినీ విద్యార్థులకు నేర్పించేందుకు పోలీసు శాఖ తరపున ప్రతి పాఠశాల కళాశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**- గంజాయి మత్తు పదార్థాల అదుపుకు కఠిన చర్యలు**

అన్ని అనర్థాలకు మూల కారణమైన గంజాయి మత్తు పదార్థాలు అదుపుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో నాటు సారా అరికట్టేందుకు ఎప్పటికప్పుడు మెరుపు దాడులు నిర్వహిస్తూ నాటు సారా కాసే వారిని అదుపులోకి తీసుకొని గుడుంబా నివారణకు కృషి చేస్తున్నారు. గంజాయిఅక్రమ రవాణా, సేవించడం, విక్రయాలపై ఉక్కు పాదం మోపిన పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిబంధనల మేరకు నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా పాఠశా,కళాశాల స్థాయిలో యువతి యువకులను సమావేశాలు ఏర్పాటు చేసి గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను గంజాయి,మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు అహర్నిశలు పోలీసు శాఖ కృషి చేస్తోంది.

**- ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**

నిరంతరం విధి నిర్వహణలో తలమునుకలైన పోలీసు సిబ్బంది సంక్షేమంపై కూడా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు క్రీడలు యోగా లాంటి వాటిని నిరంతరం సాధన చేయాలని ప్రతి సందర్భంలోనూ సిబ్బందికి సూచిస్తుంటారు. పోలీసు శాఖలో ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహించడమే కాకుండా తాను వారితో మమైకమై క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చారు. మరోవైపు ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణయే ధ్యేయంగా పోలీసులకు ప్రత్యేక హెల్త్ కార్డులు అందజేసి ప్రైవేటు ఆసుపత్రిలో సైతం వైద్య సేవలను తక్కువ ఖర్చుకే అందేలా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. పోలీసు శాఖ అంటే కఠినంగా ఉంటూ నేరస్తులకు భయం కల్పించే యంత్రాంగం మాత్రమే అనే అపప్రద నుంచి పోలీసు శాఖను ప్రజలకు దగ్గర చేసి మమైకమయ్యేలా చేసేందుకు ఎస్పీ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పోలీసు శాఖను భాగస్వామ్యం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏమిటో రాజన్న సిరిసిల్ల జిల్లాకు పరిచయం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనదైన విధి నిర్వహణతో జిల్లా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.

# రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (%జ=×ఖీ%) నిధులు మంజూరు చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ ద్రుష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావూపేట ఖాజీపూర్ ( కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకుగాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

## పూడూరులో దారుణం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్ది రాజశేఖర్ అనే వ్యక్తి బుధవారం ఉదయం ఇంటి బాత్రూంలో శవమై కనిపించాడు. రాజశేఖర్ గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై తరచు ఇంటిలో భార్య, తల్లి, కూతుర్ని హింసించేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూడా మద్యం సేవించి ఇంటిలో గొడవ చేశారు. విసిగిపోయిన తల్లి,భార్య కర్రతో కొట్టి హత్య చేసినట్లుగా పోలీసులు, స్థానికులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ నీలం రవి, ఎస్సై సందీప్ లు విచారణ చేపట్టి మృతదేహాన్ని అంబులెన్స్ లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య నిర్మల,కుమార్తె సాగరిక ఉన్నారు.

## పశుగణనను పగడ్బందీగా నిర్వహించాలి

**సూర్య మెట్పల్లి:-**

అఖిల భారత పశుగణనను పగడ్బందీగా నిర్వహించాలని. ప్రతి పశువును లెక్కించి ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పశు వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ప్రాథమిక పశువైద్య కేంద్రంలో జరుగుతున్న పశువైద్య సేవలు, రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని వసతులు పరిశీలించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ స్టోరేజ్ మందుల యొక్క స్టోరేజ్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నా రు. ప్రస్తుతం శాఖా పరంగా జరుగుతున్న అఖిలభారత పశు గణన మండలంలో ఏ విధంగా సాగుతుందో తెలుసుకొని ఆన్లైన్ విధానాన్ని పరిశీలించారు.పశువులను ప్రతి గ్రామంలో కచ్చితంగా లెక్కించి త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.తర్వాత వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కింద చేపట్టిన పలు టీకాల వివరాలను రిజిస్టర్ లో మాత్రమే కాకుండా ఆన్లైన్లో నమోదును పరిశీలించారు. పశువైద్య సేవలు మరింత పెంచాలని కృత్రిమ గర్భోత్పత్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేలు జాతి అభివృద్ధి జరిగేల చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్, పశువైద్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ సంతోష్, ఆర్డీవో శ్రీ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీ ఓ మహేశ్వరరెడ్డి, గిర్ధవర్ ఉమేష్, కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో కలకలం..

*(మొదటి పేజి తరువాయి)*

గల హెూండా యాక్టివా షోరూం పక్కన నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్ (35)ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పాశవికంగా నరికి హతమార్చారు. మృతదేహాన్ని చూసిన స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ సీఐ శ్రీనివాస్, పట్టణ ఎస్సై రమేష్ తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు రషీద్ కు తలతో పాటు మొత్తం శరీర భాగాలలో 20 చోట్ల కత్తిపోట్లు ఉన్నట్లుగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సిరిన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. మృతునికి భార్య సిరిన్ కు ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రషీద్ మృతితో కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి. రషీద్ గంగాధర్ లో డాక్యుమెంటరీగా పనిచేస్తూ జీవన ఉపాధిని పొందుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఘటన స్థలంలో ఆధారాలు సేకరించేందుకు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరలో గుర్తించి పట్టుకుంటామని వెల్లడించారు.

## పంచాయితీ కార్యదర్శుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య వీణవంక**

వీణవంక మండలంలోని పంచాయితీ కార్యదర్శుల సంఘం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపిడిఓ ఎం. శ్రీధర్ తెలిపారు. అధ్యక్షునిగా చల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా రెడపల్లి పంచాయితీ కార్యదర్శి ఎం. రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా మామిడాలపల్లి కార్యదర్శి ఆర్. మధుసూదన్, ఉపాధ్యక్షులుగా వీణవంక పంచాయితీ సెక్రటరీ ఎ. యశోద, హిమ్మత్ నగర్ కార్యదర్శి టి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ఇప్పలపల్లి పంచాయితీ కార్యదర్శి బి. రవి, ఎలబాక పంచాయితీ కార్యదర్శి కె. ఐలోని, ఘన్ముకుల పంచాయితీ కార్య దర్శి ఎల్. కృష, కోశాధికారిగా సభ్యులుగా దేశాయిపల్లి కార్యదర్శి పి. సం దీప్, పోతిరెడపల్లి కార్యదర్శి పి. సుష్మా, బొంతుపల్లి కార్యదర్శి కె. రజిత, కిష్టంపేట కార్యదర్శి ఎం. రాజు, రామకృష్ణ పూర్ కార్యదర్శి ఎం. శరత్ లను ఎంఎడిఓ, ఎంపిఒ సురేందర్ అధ్యక్షత సమావేశంలో ఏకగ్రీవంగాఎన్నికోబడ్డారు.



# నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - డిసెంబర్ 31 లోగా సర్వే పనులు పూర్తి చేయాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారుల, పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం మనకు 1లక్షా 7వేల 398 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు వీటిలో 15వేల 510 దరఖాస్తుదారుల ప్రస్తుత నివాసం ఇందిరమ్మ యాప్‌లో క్యాప్చర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజూ పంచాయతీ కార్యదర్శి 25 ఇండ్లు మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని, గ్రామాల్లో అవసరమైతే అదనపు లాగిన్లు తీసుకుని సర్వే వేగవంతం కావాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.అనంతరం జిల్లాలోని మండలాల్లో వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్వే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సెల్ టవర్ నెట్వర్క్ ప్రాబ్లమ్స్ ఎదురైతే ఆఫ్ లైన్ ద్వారా కూడా నమోదు చేయవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దేశిత సమయం డిసెంబర్ 31 లోగా సర్వే పనులు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఎం.పి.డి.ఓ లు, పంచాయితీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే

**- ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండవద్దు**

**- 6-14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి**

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

బడి బయట ఉన్న విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా విద్యాశాఖ, కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ, పోలీసు శాఖలతో అదనపు కలెక్టర్ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా (ఓ ఎస్ సీ) గుర్తించాలని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని సూచించారు. విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అలాగే విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని, అది డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు సంబంధిత ఆవాసములో ఉండే తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, యువజన సంఘాలు, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని ఆదేశించారు. సర్వే చేపట్టే విధానం, దానికి అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని అవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు. గత ఏడాది దాదాపు 420 మంది గుర్తించి సమీప స్కూళ్లు, వర్క్ సైట్ స్కూల్ లలో చేర్పించామని వివరించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమగ్ర కులగణన సాధన కోసం దద్దరిల్లిన జంతర్ మంతర్

**సూర్య వేములవాడ**



దేశ వ్యాప్తంగా కులగణన కొరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపో తుల నరేందర్ గౌడ్ మంగళవారం డిల్లిలో గర్జించారు. జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ఏర్పాటు చేసిన మహా ధర్నా లో ఆయన కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 1931 నాటి నుండి బీసీ రిజర్వేషన్లు తగ్గించుకుంటూ వస్తు న్నారని ఆయన అభివర్ణించారు. రెండు శాతం అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిం చడం కేంద్ర ప్రభుత్వం దిక్కుమాలిన ఆలోచన అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి హిందూ నినాదం తప్పా ప్రజల ప్రగతి కొరకు చేసింది ఏమీ లేద న్నారు. రాహుల్ గాంధీ కులం మతంతో మాకు సంబంధం లేదని నరేందర్ గౌడ్ అన్నారు,మాకు కావలసింది కులగనణ అన్నారు. అమెరికా లాంటి దేశాల్లో బెగ్గింగ్ చేస్తే జైలు శిక్షలంటాయ ని, మన దేశం లో మూడు వందల కులాల జీవన వృత్తి అడుక్కోవడమని రికార్డుల్లో నమోదు చేశారని నరేందర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1992-93 లో బీసీ కమిషన్ ఏర్పాటులో 27శాతం రిజర్వేషన్లు 11శాతానికి తగ్గించి బీసీ లకు తీరని అన్యాయం చేశారని ఆయన అభివ ర్ణించారు. మండల కమిషన్ కు బిజెపి, సీపీఐ, సిపిఎం కాంగ్రెస్ వ్యతిరేకంగా వ్యవహరించయని నేడు కాంగ్రెస్ తన తప్పును గ్రహించి కులగనాణకు పూర్తి మద్దతిస్తుంద న్నారు. బిజెపికి బీసీలపై ప్రేముంటే ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆలె శ్యామ్ జిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతులని చేస్తున్నారని, మాజీ ఐఏఎస్ జయ ప్రకాష్ నారా యణ్ చేస్తున్న వాదనను నరేందర్ గౌడ్ కొట్టిపా రేస్తు వ్యంగంగా మాట్లాడారు.నరేందర్ గౌడ్ శ్రమ వృధ కాదని, తెలంగాణ రాష్ట్రంలో కుల గణన అంతిమ దశలో ఉందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నరేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన ధర్నాకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కులగనకు బీజేపీ సహకరించడం లేదన్నారు. విపి సింగ్‌ను బీజేపీ బలవంతంగా గద్దె దించిందన్నారు. కులగణకు దేశంలో రాహు ల్ గాంధీ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనుకూలం గా ఉందన్నారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ 1931నుంచి కులగనన ఆటంకలా నడుమ నలుగుతుందన్నారు.సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కులగనణ అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. రాజ్యాంగ పదవుల కోసం శాసనకర్తలు కావాల్సిన అవసరం ఉంద న్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఓబీసీ ఇంటలెక్చువ ల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణా మాట్లాడుతూ అంబానీకి 28 న్యూస్ చానల్స్ 21 న్యూస్ పేపర్స్ ఉన్నాయని అన్నారు. కేంద్రం ఈ డబ్ల్యూ ఎస్ కోటాను తీసుకు వచ్చి బీసీలను మోసం చేసిందన్నారు.పూలే అంబెద్కర్ బాటలో మేకపోతుల నరేందర్ గౌడ్ నడుస్తున్నారని అన్నా రు. అనంతరం సాధిస్తాం కూలగణన అని ధర్నా చౌక్ లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ సరికొండ రామ కృష్ణం రాజు, గిరగని బిక్షపతి, ఎర్ర శ్రీహరి, కడబోయిన మల్లేష్ యాదవ్, తవటం సత్యం, దేశగాని నాగరాజు గౌడ్, కొత్త వినయ్ బాబు, మహేష్, బత్తుల మహేందర్ యాదవ్, కలల్ నరసింహులు, పెంట అజయ్ పటేల్,కాల్వ మధుబాబు, పొన్నం ఉపేందర్ నాయుడు, దామోదర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' చొరవతో 3 ఎల్ఓసిల మంజూరు

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురుకి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి తెలియజేయగానే, తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆరిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మన్సూర్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు, వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన జె. శ్రీకాంత్‌కు 1 లక్ష 10 వేలు, సిరిసిల్ల పట్టడానికి చెందిన చెందిన లక్ష్మి బాయ్‌కి 1 లక్షల రూపాయలు మంజూరి చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డుకు చెందిన జే. రమాదేవి/కృష్ణమూర్తిలకు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వార్డు కౌన్సిలర్ నేరెళ్ల శైలజ శ్రీకాంత్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని నేరెళ్ల శైలజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## న్యాయవాదుల డైరీ-2025 ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అడ్వకేట్స్ -2025 నూతన డైరీలను ఆవిష్కరించి, న్యాయవాదులకు అందజేశారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్‌గా నియామకమైన న్యాయవాది బొజ్జ నరేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్,నక్క దివాకర్,ప్రతాప సంతోష్, గొంటి శంకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొడ్డు గంగరాజు, పంపరి శంకరయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన నిరవధిక సర్వ శిక్ష అభినయ్ ఉద్యోగుల సమ్మె

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమను పర్మినెంట్ చేయాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.నిన్నటి రోజు ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్ఏ దీక్షల శిబిరంలో పాల్గొన్న హైమావతి అనే ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందగా వారికి సిరిసిల్ల ఎస్ఎస్ఏ యూనిట్ ప్రాగాడ సనుభూతిని వ్యక్తం చేశారు.ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రగుడు అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి పర్మినెంట్ చేయాలని వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.





# సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొగ శ్రావణి

**సూర్య, జగిత్యాల**

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్దగల ధర్నా చౌక్‌లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత పది రోజులు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెకు బుధవారం హాజరై సంఘీభావం తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్‌లో ఏళ్ల నుంచి సేవలందించిన 20 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని అన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి సర్వ శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేస్తామని వేతన పెంపు అమలు చేస్తామని ప్రకటించి అధికారంలోకి



వచ్చి ఏడాది కావస్తున్న ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు. జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న ఇద్దరు నాయకులు చట్ట సభల్లో ఉన్నారు కానీ వారు మాత్రం సమగ్ర శిక్ష ఉద్యోగుల గురించి కనీసం గొంతు విప్పడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు అన్ని విధాలుగా తోడుగా ఉండి పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, పవన్ సింగ్, జగిత్యాల పట్టణ ఇన్చార్జ్ మ్యాదరి అశోక్, బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు మామిదాల రాజగోపాల్, కాశెట్టి తిరుపతి, భారతీయ జనతా పార్టీ మండల పట్టణ పదాధికారులు మహిళా మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి రానున్న కేంద్ర స్థాయి బృందం

**సూర్య, జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలో స్కానింగ్ సెంటర్‌ల పని తీరును పర్యవేక్షించేందుకు కేంద్ర స్థాయి పి సి పి ఎన్ డి టి బృందం ఈ మూడు రోజులలో రానున్నట్లు మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి తెలిపారు. స్కానింగ్ సెంటర్‌ల నిర్వాహకులు నిబంధనలకు లోబడి పని చేయాలని ఆసుపత్రిలో అందరికీ కనబడే విధంగా టారీఫ్ చార్ట్ లింగ నిర్ధారణ చేయడం శిక్షార్హం అనే బోర్డు అతికించవలసిందిగా ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో పి సి పి అండ్ డి టి 1994 ఆక్ట్ బుక్కు ఉండవలసిందిగా ఆదేశించారు.ఎవరైనా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి నెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్లో సమర్పించి 5వ తేదీలోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా ఆదేశించారు. బుధవారం జగిత్యాల లోని నాలుగు స్కానింగ్ సెంటర్లను సందర్శించి వాటి యొక్క రికార్డులను పరిశీలించారు. ఎవరైనా రిజిస్ట్రేషన్ గడువు తీరినట్లయితే కనీసం ఆరు నెలల ముందుగా కార్యాలయంలో రెన్యువల్ కు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండివర శ్యామ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కృషితో సీఎం సహాయ నిధి

**సూర్య, రాయికల్**



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కృషి వలన మైతాపూర్ గ్రామానికి చెందిన పలువురి లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్ తెలిపారు.కాగా ఇట్టి చెక్కులను లబ్ధిదారులైన పంచతి రాజన్నకు 32,000, బొమ్మెన రాజశేఖర్‌కు 16,000, పారువెల్లి మానసకు 40000, జిల్లెల్ల బుచ్చవ్వకు 25,000, పెద్దోళ్ళ శ్రీహిత (బాపురెడ్డి)కు 50,000, దుంపేట సంధ్యా (మల్లేష్)కు 56,000 విలువ గల చెక్కులను గ్రామ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలడుగు నరసింహారెడ్డి, నెమిల్ల స్వామిరెడ్డి, కొల్ల బుచ్చిరెడ్డి, బొమ్మెన బాబు, వంగ మల్లయ్య, లింగంపల్లి లక్ష్మణ్, నెమిల్ల నారాయణ, కుర్మ జైపాల్, పోచయ్య, మల్లయ్య, గంగన్న, రాయమల్లు, చిన్న గంగారం తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో కాసం ఈశ్వరయ్య ఇంటిలో దొంగలు ఈశ్వరయ్యని గాయపరచి నగదు బంగారం చోరీ చేయగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం వారినీ వారి నివాసంలో కలిసి పరామర్శించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన దొంగలను గుర్తించి, సొమ్ము బంగారం రిక వరీ చేయాలన్నారు. మండల కేంద్రానికి చెందిన నడిపెల్లి మల్లేష్‌కి ఇటీవల పాము కాటు కు గురి కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, నాయకులు నారపాక రమేష్, మాజీ ఉప సర్పంచ్ హరీష్, కృష్ణ రావు, రమణారావు, చల్ల రాములు, జలంధర్, రాజన్న, రాజేశం, ఎస్ఐ కుమార స్వామి, నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికారులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, మెట్‌పల్లి**



ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మెట్‌పల్లి డిఎస్పి అడ్లూరి రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్ లను వారి వారి కార్యాలయాల్లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ, మెట్‌పల్లి మండల పట్టణ అధ్యక్షుడు పుల్లూరి వెంక టేష్, మిట్టపల్లి భూమేష్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మోసిన్, నియోజకవర్గ మైనార్టీ ఉపాధ్యక్షులు సల్మాన్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షులు అలిముద్దీన్, ప్రధాన కార్యదర్శి తైసిన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో తప్పిపోయిన బాలుని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న దొంగ మల్లన్న జాతరలో వెల్గటూరు మండలంకు చెందిన శ్రీయాన్స్ బుధవారంతప్పిపోగా అతనిని గుర్తించిన పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సందర్భంగా అబ్బాయి తల్లిదండ్రులు గొల్లపల్లి ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

### - కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల**



సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లి దండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఎం.డి.జబ్బార్, ఎం.డి. ఇక్బాల్, దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన

**సూర్య, జగిత్యాల అర్బన్**




మహిళ సాధికారత ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా, జగిత్యాల రూరల్ మండలం జబితాపూర్ గ్రామంలోని జెడ్పి హెచ్ ఎస్ స్కూల్ లో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సబ్యురాలు సౌజన్యతో కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి, మొబైల్, సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం, మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు. హెల్ప్ లైన్ నెంబర్స్, టోల్ ఫ్రీ నంబర్స్ 100, 112, 181, 14567, 1098 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్, సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సబ్యురాలు సౌజన్య, నవత మహిళా గ్రామా మెంబెర్స్, వి వో ఏ లలిత, మహిళా సాదికారిత టీం బి.స్వప్న, ఎం.హేమశ్రీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

### - డిఈవో రాము

**సూర్య, బీర్పూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటు గా నాణ్యమైన విద్యను అందించాలని డిఈవో రాము అన్నారు. బుధవారం బీర్పూర్ మండలంలోని తుంగూరు స్కూల్ కాంప్లెక్స్ మీటింగును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ విద్యార్థులు చదవడం, రాయడం తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస సామర్థ్యాలు సాధించాలని వాటి కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు బోధనోపకరణాలను టిఎల్ఎంను ఉపయోగించి విద్యార్థులకు కృత్యా ధార బోధన ద్వారా సత్ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం తుంగూరు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులు 100% ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లో కాస్ట్ నో కాస్ట్ తో తయారు చేసిన బోధనోపకరణలను డీఈఓ పరిశీలిం చారు. అనంతరం టిఎల్ఎంను ప్రదర్శించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ మహేష్, మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, స్కూల్ కాంప్లెక్స్ తుంగూరు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు భాస్కర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ జూపాక సుదర్శన్, మారంపల్లి లచ్చయ్య, ఎం రమాదేవి, సుజాత తుంగూరు ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం హేమలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హై పవర్ వేతనాలు అమలు చేయాలి

## - మూడు రోజులు డిమాండ్స్ డే - ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు హైదరాబాద్ లో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 19, 20, 21, తేదీల్లో డిమాండ్స్ డే గా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర కమిటీ నిర్ణయాల్లో భాగంగా బుధవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 లో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు 100 రోజుల వేతనాలు పెంచుతామని గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రులు కార్మిక వర్గానికి మాట ఇచ్చి సంవత్సరం గడిచిపోయిందని ఆరోపించారు. ఇప్పటివరకు రెండు సార్లు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. సమావేశాల్లో కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు ప్రభుత్వం దృష్టికి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల సమస్యను అసెంబ్లీలో మాట్లాడి తీసుకు వెళ్లినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. అదేవిధంగా డిప్యూటీ సి.ఎం. ఈ యొక్క కాంట్రాక్టు కార్మికుల జీవన విధానం వేతనాల పై ప్రత్యేక అనుభవాన్ని అతను పాదయాత్ర సందర్భంగా వచ్చిన అనుభవాన్ని ఎన్నో దపాల మీటింగుల్లో చెప్పడం జరిగింది. అయిన కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఎడల అనుసరిం చిన విధానాన్ని కార్మిక వర్గం ఈ దప కోల్ బెల్ట్ ఏరియా మొత్తం కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకో వాలని గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలను తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది అన్నారు. అదే విధంగా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు మూడు రోజులు డిమాండ్స్ ప్లే కార్డ్స్‌తో తమ నిరసనను తెలియజేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గం నుంచి మరో మారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజనర్సు, నరసయ్య, రమేష్, శ్రీనివాస్, సురేష్, సంపత్, లింగన్న, మొండి, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణు - లైఫ్ సేవింగ్ టెక్నిక్ సి. పి. ఆర్. చేసి నిండు ప్రాణం కాపాడాలి

## - సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజల ప్రాణాలు సంరక్షించేందుకు ఉపయోగపడే సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లు విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రక్రియ పై ప్రతి ఉద్యోగి అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఎన్.డి. ఆర్.ఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలో ఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తు న్నారని, యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని, ఆకస్మిక గుండెపోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని అన్నారు.సిపిఆర్ చేసే విధానం, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని, సిపిఆర్ చేసి ఒక మనిషిని కాపాడడం వల్ల వారి కుటుంబానికి సైతం మేలు చేసిన వారవుతామని తెలిపారు. సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో విపులంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్ పెక్టర్ బబ్లూ విశ్వాస్ వివరించారు.దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయని అన్నారు.అపస్మారక దశలో ఉన్న వ్యక్తిని ముందుగా సమతులంగా ఉన్న నేలపై వెల్లకిలా పడుకో బెట్టాలని, తర్వాత ఆ వ్యక్తి గడ్డాన్ని కొద్దిగా ఎత్తి పట్టుకోవాలని, దీనివల్ల శ్వాసక్రియ సాఫీగా సాగే వీలుందని, ఆ పై తల దగ్గరబెట్టి ఊపిరి తీసుకుంటున్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలని, ఊపిరి తీసు కోవడం లేదని తెలిసిన తర్వాత ముక్కు రెండు రంధ్రాలను మూసివేసి నోట్లో నోరు ఉంచి గాలి ఊదాలనీ, ప్రాణం ఉన్నట్లు కదలిక కానీ, ఊపిరి తీసుకోవడం లేని సందర్భంలో ఛాతీపై ఒత్తిడి కలిగించేందుకు సిద్ధం కావాలని, ఛాతీ ఎముక క్రిందుగా మధ్యలో రెండు చేతులను ఉంచి క్రిందికి నొక్కడం, పైకి వదలడం చేయాలనీ, ఒకవైపు సి.పి.ఆర్. చేస్తూనే మరో ప్రక్క అంబులెన్స్ వాహనం తెప్పించాలని, సి.పి.ఆర్. లో చేతితో కంప్రెషన్ మొదలు పెట్టిన తర్వాత 100 నుండి 120 వరకు ప్రతి నిమిషానికి చేయాలనీ, ఇలా అంబులెన్స్ వచ్చే వరకు చేయాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు ఆర్జీ-3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 161 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 43 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 07 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, సత్రం సమ్మయ్య, విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం గుర్రం శ్రీహరి,క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్,సదయ్య పాల్గొన్నారు.

# నేడు ఎండోమెంట్ అధికారుల విచారణ

**సూర్య మంథని**



తేది: 18.12.2024

మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గురువారం ఎండోమెంట్ అధికారుల విచారణ జరుగుతుందని కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీనారా యణ స్వామి దేవా లయం ఆదాయం, వ్యయాలు, భూములు, ఆభరణాలు గురించి స్థానిక దేవాలయ పూజారి తిరునగిరి ప్రసాద్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు భక్తుల మనోభా వాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, గురువారం విచారణ కోసం అధికారులు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై మంథని పోలీస్ స్టేషన్లో సైతం సమా చారం ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విచారణ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పురోహితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఆన్ లైన్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఖాతాదారులకు ఆన్ లైన్ బ్యాంకింగ్ సేవలు (UPI), మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొదలగు సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కాల్వ శ్రీరాంపూర్ శాఖ మేనేజర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం వారి ఉత్తర్వుల సంఖ్య F.No.15/15/2015(E)-RRB, ప్రకారం13 నవంబర్ నుండి 01 జనవరి 2025 వరకు ఆంధ్ర బ్యాంక్ ఆన్లైన్ సేవలు నిలిపివేయబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (APGVB), తెలంగాణ రాష్ట్రంలోని శాఖలు, హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు (TGB) విలీనం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శాఖలు మరియు లావాదేవీల సులభ తరం కోసం శాఖ కార్యకలాపాలు ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవా కేంద్రాలను నిలిపివేయబడుతున్నాయని వివరించారు. తిరిగి జనవరి ఒకటి 2025 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉంటాయన్నారు. కావున ఖాతాదారులందరూ సహకరించి వారి లావాదేవీల కనుగుణంగా ముందుగానే పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ఎల్లప్పుడూ ఉత్తమ సేవలు అందించుటకై సిద్ధంగా ఉన్నామన్నారు.

# పొట్ల మల్లయ్య బి.ఆర్.ఎస్ పార్టీకి చేసే సేవలు మరవలేనివి

## - మల్లయ్య విగ్రహావిష్కరణ - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య బి.ఆర్.ఎస్ పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య విగ్రహాన్ని పుట్ట మధు ఆవిష్కరించారు. మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ కి పూర్తిస్థాయిలో మద్దతు పలికి గెలుపులో కీలక పాత్రలు వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కమాన్ పూర్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బి.ఆర్.ఎస్ మండల యువత అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, అలాగే పెండ్లి నారాయణ, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, చిందం తిరుపతి కొయ్యడ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలి

## - మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించిన ప్యాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**



నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలని కోరుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర బాబుకు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వినపతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన సుమారు 20మంది భూ నిర్వాసిత బాధిత రైతులతో మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి ఇక్కడి రైతుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భూ నిర్వాసిత రైతులకు నష్టం జరగకుండా నిజమైన రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించాలని ఆయన మంత్రి శ్రీధర్ బాబును కోరారు. అర్హులైన రైతులందరికి ప్రభుత్వం ద్వారా సరైన నష్ట పరిహారం అందేలా తగు చర్యలు చేపడతానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ వెంట పుట్ట పాక గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాట్లపల్లి సంతోష్, శీలం ప్రభాకర్, సవాయి గణేష్, ఈసంపల్లి చంద్రమూర్తి, మిట్ట రాజశేఖర్, రేసు అచ్చిబాబు, రొడ్డ సాయి కృష్ణ, రైతులు ఉన్నారు.

# అధికారులు పకడ్బందీగా విధులు నిర్వర్తించండి

**- త్రాగునీటి సరఫరా పనులను సకాలంలో పూర్తి కావాలి**
**- మార్చి నాటికి ఆస్తిపన్ను వసూలు కనీసం 95 శాతం వరకు పూర్తి చేయండి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రామగుండం పురపాలక సంఘం కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తిపన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి ఆ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. నగరంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సరఫరా చేసే విధంగా పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని, ఫిబ్రవరి నుంచి కనీసం 10 సంవత్సరాల వరకు రామగుండం పురపాలక సంస్థకు ఎటువంటి కరెంట్ బిల్లు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఒక కోటి 25 లక్షల రూపాయలతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 49 శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, రాబోయే మార్చి నాటికి కనీసం 95 శాతం ఆస్తి పన్ను వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు సోమవారం నుంచి వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని చెప్పారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామణ్ తో పాటు ఇంజనీరింగ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదు

**- 132 కె.వి. సబ్ స్టేషన్ లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు**
**- భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్ రావు అన్నారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 09 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని ఆర్జీ-3 ఏరియా లోని 132 కె.వి.సబ్ స్టేషన్ లో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్ రావు, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించేటప్పుడు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థ గా తీర్చిదిద్దాలని కోరారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు నూతన ఉపకరణాల ఉపయోగంపై ఉద్యోగులకు భద్రత పట్ల అవగాహన కల్పించాలని కోరారు. తదనంతరం పని స్థలాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, తనిఖీ బృందం సభ్యులు వి.నరేంద్ర కుమార్, పి.అప్పారావు, పి.రాజ్ కుమార్, జి.నాగ సాయి సందీప్, జి.కోదండరాం, కె.మదన్ గోపాల్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, డిజియం దూప్ సింగ్, మేనేజర్ కె.వి.రామారావు, డి.ఎస్.ఇ. నరసింహ స్వామి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత ఏంబడి రామయ్య సంస్మరణ సభ

**సూర్య ఓదెల**



ఓదెల గ్రామానికి చెందిన ఎంబడి రామయ్య గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజు నేత్రదాత నివాసంలో సంస్మరణ సభను నిర్వహించారు. కుటుంబ సభ్యులు కుమారుడు కుమార్, లతా, కూతురు, అల్లుడు పోసక్క, నారాయణలకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు జ్ఞాపికను అందించి అభినందలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీష్మ చారి కార్యక్రమానికి వచ్చిన అతిథులకు మిత్రులకు నేత్ర, శరీర,అవయవ దానాల గురించి అవగాహన కల్పించారు.

## గీతా కార్మికున్ని పరమార్శించిన గౌడ సంఘం నాయకులు

**సూర్య మంథని**



మంథని మండలం రచ్చ పెల్లి గ్రామానికి చెందిన తిరుపతి గౌడ్ ఈత చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొంది వచ్చిన బాధితున్ని గౌడ సంఘం నాయకులు పరామర్శించారు. రచ్చ పెల్లి గ్రామానికి చెందిన కందునూరు తిరుపతి ఈనెల 3న ఈత చెట్టు పై నుండి పడి చేయి విరిగి, తీవ్ర గాయాల పాలై చికిత్స పొంది, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన తిరుపతిని గౌడ సంఘం నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వడ్లకొండ శ్రీనివాస్, సిరిశెట్టి మొగిలి, పడాల మల్లేష్, వడ్లకొండ రామస్వామి, తాళ్లపల్లి బాపులు పరామర్శించి, ప్రభుత్వపరంగా బాధితున్ని ఆదుకోవాలని వారు కోరారు.

## ఆలయ పూజల నిమిత్తం గోవు బహుకరణ

**సూర్య ఓదెల**



మండలం పోత్కపల్లి గ్రామం లోని రాజ గోపాల స్వామి భవాని సహిత మహాలింగేశ్వర స్వామి ఆలయానికి పూజల నిమిత్తం బుధవారం రోజు పుల్లూరి రాంబాబు పరమేశ్వరి దంపతులు ఆవు దూడలను బహుకరించారు. అలాగే నస్పూరి రామస్వామి సుగుణ దంపతులు ఒక దూడను ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, గ్రామస్తులు దాతలను అభినందించారు.

## ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ప్రాథమిక పశువైద్య కేంద్రం మొదటి అంతస్తులో ఉండడంవల్ల పశుపోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పూర్తి ఏర్పాట్లు చేయాలని తాహసిల్దార్ పట్టణ కమిషనర్లను ఆదేశించడం జరిగింది. అలాగే కోరుట్ల మండల పశువైద్యాధికారిని తాసిల్దార్ తో కలిసి కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నిర్వహణకు అనువైన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్, పశువైద్య కేంద్ర పశువైద్యాధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ సంతోష్ పశు వైద్య సిబ్బంది, మెట్పల్లి ఆర్డీవో శ్రీ శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్, తహసిల్దార్ కిషన్, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్లో ఫుడ్ సేఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ఆర్ అనూష బుధవారం హోటల్లు, మాల్స్, వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. హోటల్ లో రసాయన పదార్థాలు వినియోగం రంగుల వినియోగం పరిశుభ్రతపై పరిశీలించినట్లు తెలిపారు. కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా మామూళ్లకోసమే తనిఖీలు చేపట్టినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సద్దుల బతుకమ్మ దసరా పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా వ్యాపార సముదాయాల్లో కల్తీ నూనెలు కల్తీ ఆహార పదార్థాలు లావాపేక్షతో వ్యాపారులు విక్రయించడం చేస్తారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టడం వెనుక మామూలు కోసమే అని పలువురు ఆరోపిస్తున్నారు. హోటల్ నిర్వాహకులు మాల్స్ దుకాణదారులు మామూలు ఇచ్చి పంపించినట్లు సమాచారం. ఉన్నతాధికారులు ప్రజల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ తీసుకొని కల్తీ నూనెలు కల్తీ ఆహార పదార్థాలను అరికట్టాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటినరీ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను సేవ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళలకు, పిల్లలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 23వ తేదీన సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం గుర్రం శ్రీహరి, సేవ కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కో-ఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, రవి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## మానవ వికాస వేదిక కోశాధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో మానవ వికాస వేదిక పెద్దపల్లి జిల్లా కోశాధికారి నల్లూరి రామ్మూర్తికి బుధవారం నాసిక్ వెంకన్న కళామండలి కళాకారులు ఘన సన్మానం నిర్వహించారు. మానవ వికాస వేదిక సభ్యుడిగా రామ్మూర్తి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాకారునిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రజల మన్ననలు పొంది తెలంగాణ ఉద్యమంలో తమ కీలక పాత్ర వహించిన రామ్మూర్తిని సన్మానించారు. ఇటీవల హైదరాబాద్లో మానవ వికాస వేదిక రాష్ట్ర కళా మండలి అధ్యక్షుడు దాసరి రామస్వామి ఆధ్వర్యంలో ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రామస్వామి, జిల్లా అధ్యక్షుడు జూల మోహన్, గంధం కృష్ణ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు అంబటి కనకయ్య పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని జిల్లాగా మార్చాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోషణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ పోషణ లోపం లేని జిల్లాగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలో తీవ్ర లోప పోషణతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని వైద్య శాఖ సహకారంతో ఎన్.ఆర్.సి కి పంపించాలన్నారు. ఎన్.ఆర్.సిలో




ప్రత్యేక ఆహారం, చికిత్స ద్వారా పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా పోషణ వాటిక ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించాలన్నారు. మునగ, కరివేప, నిమ్మ వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవాలని చెప్పారు. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఐరన్ పంటి పోషకాలు అందుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని సూచించారు. పోషకాహారం పట్ల గ్రామాల్లో వార్డుల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, వైద్య అధికారి వెంకట రమణ, డిఈఓ జనర్దన్ రావు, డీపీవో రవీందర్, సీడీపీఓలు, పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





విజ్ఞాన యాత్రలో భాగంగా పారమిత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన పాండవుల గుట్టను సందర్శించారు. పాండవులు అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు ఇక్కడ నివసించారని విశ్వసించబడే పాండవుల గుట్ట చరిత్రను గురించి తెలుసుకున్నారు. పాండవుల గుట్టలోని రాతి గుహలను, గుహలపై ఉన్న రాతి చిత్రాలను గురించి తెలుసుకున్నారు.గుట్ట చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను తిలకించి ఆనందించారు.అక్కడి నుంచి విద్యార్థులు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన దేవాలయం చేరుకున్నారు. అక్కడ కాకతీయుల కాలం లో నిర్మించిన రామప్ప దేవాలయ చరిత్ర, శిల్పకళ వైవిధ్యాన్ని పరిశీలించి, ప్రతిమల దృశ్య కళను,దేవాలయ నిర్మాణం లో ఉపయోగించిన తేలికపాటి ఇటుకలు, శాస్త్రీయ సాంకేతికత గురించి గైడ్ సహాయంతో తెలుసుకున్నారు.ఈ విజ్ఞాన యాత్రపై పాఠశాల చైర్మన్ ఈ ప్రసాదరావు మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన యాత్రల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు సృజనత్మకత, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు.

## జిల్లాస్థాయి సి. ఎం. కప్ హ్యాండబాల్ పోటిల్లో మొదటి బహుమతి సాధించిన కోరా విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 17 వ తేధీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో సి.ఎం కప్ హ్యాండ్బాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో బాగంగా, నగరంలోని కోరా పాఠశాల విద్యార్థులు పాల్గోని అత్యున్నత ప్రతిభ కనబరిచి బాలికల విభాగంలో జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటిల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. దీనికి గాను పాఠశాల చైర్మన్ మహి పాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు మొదటి బహుమతిని సాధించిన బాలికలను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజును ప్రోత్సాహాన్ని అందించిన తల్లితండ్రులని అభినందించారు.విద్యార్థులు చదు వుతో పాటు ఆటల్లో కూడ చిచ్చరపిడుగుల్లా విజృంబించారనీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులని, పోటిలో పాల్గొన్న బాలుర విభాగాన్ని అభినందించారు.

## కరాటే శిక్షణ ప్రారంభం

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో వివిధ పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించి ఆ పాఠశాలలో కరాటే మాస్టార్లను కేటాయించింది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో ఉండాటి ప్రవళిక ను నియమించారు. బుధవారం శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలో చేరగా దాదాపు 40 మంది బాలికలకు కరాటే గురించి తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం నెలకు 12 రోజుల చొప్పున మూడు నెలలు నిర్వహించవలసి ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి తెలిపారు.

## అండర్ 15 నేషనల్ క్రికెట్‌కు సెలెక్ట్ అయిన వాల్మీకి నందిని విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వరంగల్లో జరిగిన అండర్ 15లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 15 నేషనల్‌కు సెలెక్ట్ అయిన విద్యార్థులను వాల్మీకి నందిని కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు అభినందించినారు.వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన అండర్ 15 స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాల్మీకి నందిని పాఠశాల నుండి ఎల్.సుకుమార్, బి.శివరాం, టి.శ్రీవర్ధన్ పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఇందులో నుండి ఎల్.సుకుమార్, బి.శివకుమార్ అండర్ 15 నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయినారు.అండర్ 15 నేషనల్ టోర్నమెంట్ జనవరిలో లక్నోలో జరగనున్నాయి. అండర్ 15 నేషనల్ టోర్నమెంట్‌కు తమ స్కూలు విద్యార్థులు సెలెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎటువంటి కోచింగ్ లేకుండా తమ విద్యార్థులు తన సొంత కృషితో నేషనల్‌కు సెలెక్ట్ కావడం కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనేదానికి ఇదే నిదర్శనం అని వారిని అభినందించారు.

## ఎన్డిఏకు ఎంపికైన విద్యార్థికి సత్కారం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ విద్యార్థి కాడేట్ రామడుగు సిద్ధార్థ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ)లో ఎయిర్ ఫోర్స్ వింగ్‌కు ఎంపికైన సందర్భంగా సిద్ధార్థను,తల్లిదండ్రులు రామడుగు మల్లయ్య, జమునలను సైనిక్ స్కూల్ డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దార్థ మాట్లాడుతూ నేను కష్టపడి చదివిన దానికి తోడు గురువుల ప్రోత్సాహంతో నేను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు.డైరెక్టర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సిద్దార్థ సక్సెస్‌ను విద్యార్థులందరు స్ఫూర్తిగా తీసుకొని రానించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, కే.శ్రీనివాస్ ఎస్వీపీ, ప్రమోద్ రాజు జవీపీ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూత్కూరి శంకర్,మెంబెర్స్ సంపత్, సదానందం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్**



ఏకసభ్య కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి షామీమ్ అక్తర్‌కి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ బుధవారం ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో 59 షెడ్యూల్ కులాలను వారి వారి సంఖ్య ను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని ఇవ్వడం జరిగిందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా రాశారని అన్నారు. ఎస్సీ కులంలో 59 కులాలకు సంబంధించిన ప్రతి చిన్న కులానికి న్యాయం జరగాలని, ఎవరి వాట వారికి దక్కాలని, అందుకే ఏ,బి,సి,డి వర్గీకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం సార య్య, నాయకులు మొలుగూరి కొమరయ్య, ద్రవిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్, ఇమ్మడి రాజయ్య, రొంటాల కుమారస్వామి, శనిగరం భాస్కర్, ఇమ్మడి కిరణ్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

**సూర్య, వీణవంక**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాల పాటు ప్రజా శ్రేయస్సుకు పనిచేయాలంటే గ్రామాల్లో యువతకు ఛాన్స్ ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో స్థానికంగా బలం కలిగిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రత్నం

**సూర్య, హుజురాబాద్**



మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నంను నియమించినట్లు ఎంఐఎఫ్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంఐఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రత్నం నియామకం పట్ల దళిత నాయకులు ఇమ్మడి దయాకర్, రామ్ రాజేశ్వర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ వినియోదారుల సదస్సు

**సూర్య-మానకొండూర్**

మానకొండూర్ విద్యుత్ సబ్జెస్టేషన్లో గురువారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ చైర్ పర్సన్ ఎన్.వి. వేణుగోపాల చారి పత్రికా ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ సమస్యలు, విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్చటం, హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ రద్దు, కేటగిరీ మార్పు తదితర సమస్యలపై ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## స్కూల్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**



గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించినట్లు తెలిపారు.అంతేకాకా బోర్వె ల్ వేయించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, పెంచాల చందు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమిరే రాజు తండ్రి చనిపోవడం జరిగింది. కాగా బుధవారం ఎస్.ఎస్.సి 1999-2000 బ్యాచ్ తరపున మిత్రులందరూ కలిసి ఒక క్వింటాల్ బియ్యం, నూనెను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నీల కుమారస్వామి, ఉయ్యాల రాజు, ఎండి. అహ్మద్, పిట్టల సురేష్, మొహమ్మద్ కాజా, కళ్యాణం రాజు పాల్గొన్నారు.

## నేతకాని మహర్ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీము అక్కత్తర్‌కి నేతకాని మహర్ సంక్షేమ సంఘం తరపున వినతి పత్రం అందించినారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ సూచనల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ బహిరంగ సభ, అభిప్రాయ సేకరణలు చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లాలోని నేతకాని కులస్తులు ఈ కమిషన్కు వినతి పత్రం అందిస్తూ వర్గీకరణ అనివార్యమైతే నేతకాని మహర్ కులాన్ని ప్రత్యేక కేటగిరీగ గుర్తించాలని కేటాయించాలని కోరినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం శేఖర్, బోర్లకుంట రేవంత్, దుర్గం శ్రీనివాస్, దుర్గం సాయి, డి లింగమూర్తి,అశోకు తదితరులు పాల్గొన్నారు.

## సి-5 కంపెనీలో ముగిసిన సమ్మె

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టులో సి-5 ఓబీ కాంట్రాక్టు కంపెనీలో బుధవారం సమ్మె ముగిసింది. జీతాలు ఇవ్వడం లేదని ఉద్యోగులు సమ్మె చేసిన విషయం విదితమే.జీతాలు చెల్లించడంలో సమ్మె విరమించారు.

### మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో

# సమన్వయంతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ పై వ్యాస రచన పోటీల నిర్వహణ**

**-గ్రామాలలో గంజాయి పై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి**

**-మాదక ద్రవ్యాల పై జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ అఖిల్ మహజాన్ తో కలిసి సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడ కం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ,మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి సమస్య పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ గురించి ఫీల్డ్ లెవల్ నుంచి సమాచారం అందాలని, ప్రతి గ్రామం నుంచి పంచాయతీ కార్యదర్శి గంజాయి సమస్య పరిష్కారం పై సమాచారం అందించాలని, గ్రామంలో ఎవరు గంజాయి కి బానిసలు అవుతున్నారు మొదల వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో డ్రగ్స్, గంజాయి నివార ణ పై వ్యాస రచన పోటీలు, పేయింటింగ్ పోటీలు ప్రతి నెలా నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలో సంబంధిత శాఖ అధికారులను పక్కా కార్యాచరణతో కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా బెల్ట్ షాపు లు ఉంటే జిల్లా ఎక్సైజ్ అధికారి 8712658827 నెంబర్ కు సమాచారం అందించాలని, బెల్ట్ షాపులను తొలగించేం దుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణా మాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివార ణకు ప్రభుత్వం సిరిసిల్ల రాజీవ్ నగర్ బస్తీ దవఖానలో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయ వాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ అఖిల్ మహజాన్ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని, గత సంవత్సర కాలంగా మాదకద్రవ్యాలకు సంబంధించి 95 కేసులో నమోదు చేసి దీనికి సంబంధించిన 214 పైగా వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ నివారణ కోసం సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్, గుడెంబా సంబంధించి పౌరులకు ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656426 కు తెలియజేయాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, మా దగ్గర అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సిరిసిల్ల వెంకట ఉపేందర్ రెడ్డి, ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, డి.ఐ.ఈ.ఓ. శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి పంచాక్షరి, విద్యా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్” అవగాహన ముగింపు కార్యక్రమం మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివా హాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవ త్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివా హాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారు లుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచా యతీ కార్యదర్శులు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. 'బాల్య వివాహ రహిత భారతదేశం' కార్యక్ర మాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్ర మంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వా మ్యం కావాలని సూచించారు 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంథ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమ న్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయ పడ్డారు.బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి)లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివా హాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిసిపిఓ పర్వీన్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాల ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశా లల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని, రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవా లని కలెక్టర్ సూచించారు.ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యా యులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశా లల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీ యల్ క్లాసెస్ నిర్వహించాలని, ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని, 8, 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంలో సౌకర్యాలు కల్పించాలి..

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.**

**- ఎంపీడీవో, ఎంపీ ఓ కు ఆదేశాలు..**

**సూర్య మెట్‌పల్లి:-**



వైకుంఠధామంలో పిచ్చి మొక్కలు తొలగించి, స్నానపు గదులు శుభ్రం చేయించి సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో, ఎంపీఓలకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు బుధవారం మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాన్ని ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పకృతి వనంలో పిచ్చీ మొక్కలను తొలగించాలని వివిధ పండ్ల మొక్కలు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠధామం లో తిరుగుతూ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు శుభ్రపరచాలని ఎంపీడీవో,ఎంపీ ఓ కు ఆదేశాలు జారీ చేశారు. డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీ ఓ మహేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు.

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**- జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల గ్రామస్థాయి, మండల స్థాయి ఆటలు ఇటీవల నిర్వహిం చగా, బుధవారం జిల్లా స్థాయి పోటీల కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకు న్నారు. అనంతరం వాలీ బాల్ కలెక్టర్, ఎస్పీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకు వచ్చి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య ఎస్ .జి .ఎఫ్ సెక్రటరీ మరియు ప్రభుత్వ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ఇందులో పాల్గొనడం జరిగింది .

సూర్య



# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

## - ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్
## - షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం కరీంనగర్లో బహిరంగ విచారణ
## - షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 128 దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 128 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు.అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగులేశ్వరరావు, ఆర్డీఓ కే మహేశ్వర్, జగిత్యాల డిఎస్సి డివో రాజకుమార్, సిరిసిల్ల డీఎస్సీడీవో విజయలక్ష్మి, ఎస్ డబ్ల్యూ ఓలు తిరుపతి, విజయపాల్ రెడ్డి, పలువురు అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**- మల్కాపూర్‌లో ఎస్సీ కాలనీ సందర్శన**

కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.

## మాలలను బిసి కులంలో చేర్చాలని ఎస్సీ కమిషన్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి షామీమ్ అక్తర్‌కి మాల కులస్తులను బిసిలలో చేర్చాలని కోరుతూ టిపిసిసి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్ బుధవారం జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా, అభివృద్ధి చెందారని, మాలలు రాష్ట్రంలో సంఖ్య తక్కువ అని, ఉద్యోగపరంగా, ఆర్థికపరంగా, రాజకీయపరంగా మాదిగలను అణచివేస్తూ మాదిగల హక్కులను అనేక కుట్రలతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. మాల కులస్తులు గత ఎన్నో ఏళ్లుగా ప్రతి కమిషన్ కు అడ్డుపడుతూ చివరికి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడా వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కదిరే రమేష్, తునికి వసంత్, ఎర్ర ఆదిత్య, అనిల్,జీడి సదానందం పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో బుధవారం రాత్రి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు శ్రీనివాస్‌ల గృహం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులు, పలువురు అయ్యప్ప పడిపూజను సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రానికి బీరువా వితరణ

**సూర్య, చొప్పదండి**



లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో దాత లయన్ తొడుపునూరి లక్ష్మయ్య, సౌజన్యంతో వారి భార్య, తొడుపునూరి చంద్రశేఖర్ తల్లి కీశే తొడుపునూరి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం చొప్పదండి పట్టణంలోని రాంనగర్ అంగన్వాడీ సెంటర్‌కు "బీరువా"ను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, ప్రోగ్రాం చైర్మన్ కొల్లూరి జితేందర్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, చింతల రవి, అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

## మాల, మాదిగలతో కలపరాదని ఎస్సీ కమిషన్ చైర్మన్ వినతి

**సూర్య, హుజురాబాద్**



మాల, మాదిగలతో కలపకుండా సపరేట్‌గా ఏర్పాటు చేసి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షామీమ్ అక్తర్ ని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగం కులానికి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో నివసిస్తున్న వారిలో ఇప్పటికీ పూరి గుడిసెలలో నివసిస్తున్న బేడ బుడగ జంగం కులానికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 30 శాతం కేటాయించాలని అన్నారు. హైదరాబాద్ లో బేడ బుడగ జంగం కులానికి వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య, నాయకులు రేవెల్లి వెంకటేష్, చింతల అంజి, నూనె మల్లయ్య, రాజయ్య, వెంకటేష్, రవీందర్, రమేష్, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం లోని రాంనగర్లో రమ్య మహిళ తన భర్త లేక ఇద్దరు పిల్లలతో జీవిస్తున్న తన యొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేనందువలన కుటుంబాన్ని పోషించుకునే స్తోమత లేనందువలన ఆమెకు బట్టలు కుట్టుకుని వృత్తి చేస్తుంది. ఆమె కుట్టు మిషన్ లేక బయటకెళ్ళి బట్టలు కుట్టడం జరుగుతుంది. తన కాళ్ళ మీద తను నిలబడాలని ఉద్దేశంతో తను మమ్మల్ని సంప్రదించగా ఏమైనా సహాయం చేయండి అని అడగడం జరిగింది. అప్పుడు రమ్యకి ఇంటికి వెళ్లి తనకు తెలవకుండా కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది.తను చాలా సంతోషంగా ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ రాచకొండ క్రిషిక మౌనిక కార్తీక్ సహకారం తో ఈ కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. మా ఫౌండేషన్ ద్వారా ఇలా నిరుపేద మహిళలకు, పేదలకు, ఉపాధి కల్పించడానికి మరియు వారి కుటుంబాన్ని పోషించడానికి ఇలా కుట్టు మిషన్‌లు ఇవ్వడం ఎప్పుడూ మా సంస్థ ముందు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ప్రోగ్రాం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ విభాగం వారు హాండ్స్ ఆన్ ట్రైపున్ హిల్ అంశంపై బుధవారం నుండి వారం రోజులపాటు జరగబోయే ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చినట్లయితే ఉత్తీర్ణత మాత్రమే కాకుండా ప్రాంగణ నియామకాలు పొందగలరని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ చైతన్య కళాశాలలో విద్యను అభ్యసించిన వందలాది విద్యార్థులు ఉన్నత విద్యకై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్ పొంది విదేశాలలో స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ ఈ ఈ విబాగాధిపతి ఓదెల యాదవ్ మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో ప్రతి సంవత్సరం టెక్నాలజీలో మార్పులు వస్తున్నాయని నూతన ఆవిష్కరణ గురించి అడ్వాన్స్ టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని విద్యార్థులకు తెలియజేశారు.అలాగే ఏ రంగమైన అభివృద్ధి చెందాలన్నా విద్యుత్ శక్తి ఉత్పత్తి అధికంగా ఉండవలసిన అవసరం ఉంటుంది కావున దీని పట్ల ఇప్పుడు మీరు నేర్చుకునే అంశము కూడా మన ఈ ఈ ఈ విభాగానికి చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఎస్ ఆర్ విశ్వవిద్యాలయం నుండి రిసోర్స్ పర్సన్స్‌గా విచ్చేసిన ముగ్గురు అసోసియేట్ ప్రొఫెసర్లు డా చందన్ కుమార్ శివ, డా సచ్చిదానంద సేన్, డా వేదిక్ ఇట్టి అంశంపై విద్యార్థులకు సమగ్రమైన విజ్ఞానాన్ని క్లుప్తంగా తెలియజేసేరి ఇట్టి ప్రోగ్రాంలో వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న సగర ఉప్పర సంఘం ఎన్నికలు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 29న హుజు రాబాద్ పట్టణంలో సగర ఉప్పర సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరి కిషన్ తెలిపారు. బుధవారం హుజురాబాద్‌లో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాత కార్యవర్గంను రద్దు చేశారు. కొత్త కార్యవర్గం ఈనెల 29న ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమం కోసం అనేక చర్యలు సంఘం పక్షాన తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం, స్టేట్ యూత్ అధ్య క్షుడు మార్క సతీష్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నలువాల బిక్షపతి, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, గుంటి శ్రీనివాస్, ఎంజాల వాసు, దేవునూరి శ్రీనివాస్, కురిమిళ్ళ రాజు తదితరులు పాల్గొనారు.

## ఘనంగా పదునెట్టాంబడి మహా పడి పూజ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన కత్తి రమేష్ గౌడ్ మహపడిపూజ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు చేతులు మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునేట్టంబడి మహా పడిపూజ కార్యక్రమం అభిషేకాలు,పేటతుళ్ళి ఆటలు,భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయ లక్ష్మి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవిందర్, పుసాల భూమేష్, భజన కళాకారులు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## 20న విద్యార్థులకు గణిత పరీక్ష

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ ప్రాంత జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 20వ తేదీ శుక్రవారం రోజున హుజురాబాద్ వాగ్దేవి డిగ్రీ కళాశా లలో గణిత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని డిగ్రీ కళాశాల కరస్పాం డెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవ వేడుకలలో భాగంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 9502372382 ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# భూ సమస్యల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ - అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల ఫిర్యాదులపై సమీక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అటవీ, దేవాదాయ, వక్ఫ శాఖలకు ప్రజలకు మధ్య భూమి హక్కుల పై జరుగుతున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాల యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల నిర్వహణ, పరిరక్షణ, వివాదాల పరిష్కారాలపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంబం ధిత శాఖల అధికారులు, రెవెన్యూ, అటవీశాఖ ఎండోమెంట్, ఇరిగేషన్ సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణిలో భూమికి సంబంధించిన వచ్చిన ఫిర్యాదుల సమస్యలను సత్వరగా పరిష్క రించాలని ఆదేశించారు.వక్ఫ్ భూములకు సంబంధించి ఎలాంటి డిస్ప్యూట్ లేనట్లయితే వాటిని ధరణిలో నమోదు చేయాలని ఆదేశిం చారు. అటవీ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవడం అవసరమని, ఆక్రమణ లను నివారించేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. దేవాదాయ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ భూము లను రెవెన్యూ రికార్డుల్లో సరిగ్గా నమోదు చేయాలని తెలిపారు. అలాగే వక్ఫ్ భూముల క్రమబద్ధీకరణకు సంబంధిత శాఖలు సమన్వ యంతో పనిచేసి నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో వివిధ భూములపై ఉన్న వివాదాల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికల ను రూపొందించాలని నిర్ణయం తీసుకు న్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో భూముల పరిరక్షణకు కృషి చేయాలని, నిర్దిష్ట గడువులోగా నివేదికలను సమ ర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవి ప్రసాద్, దేవాదాయ శాఖ ప్రతినిధులు, వక్ఫ్ బోర్డ్ సభ్యులు, సంబంధిత ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఎల్ఎండిలో జాతీయ పెన్షనర్స్ డే పెన్షనర్స్‌కు సన్మానోత్సవం

## - ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి యూనిట్ రిటైర్డ్, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో బుధవారం ఎల్ఎండి కాలనీలోని రిటైర్డ్ పెన్షనర్స్ సంఘ భవనంలో జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా వయోవృద్ధులైన రిటైర్డ్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ పెన్షన్స్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య, జిల్లా అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజర య్యారు. జాతీయ పెన్షనర్స్ డే పురస్కరిం చుకొని విశిష్ట సేవలు అందించిన మాజీ అధ్య క్షులు బొమ్మిడి భద్రయ్య, దురిశెట్టి నారాయణ రెడ్డి, పసుల రాధమ్మ, సిద్దయ్య లతో పాటు దాదాపు 30 మంది రిటైర్డ్ పెన్షనర్స్‌ను శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పెన్షనర్స్ రాష్ట్ర అధ్య క్షులు గాజులు నర్సయ్య మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల్లో విశిష్ట సేవలందించి, పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ కు ప్రభుత్వం నుండి రావల సిన పిఆర్సి,డిఎలు, ఇతర బెనిఫిట్స్ పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, సాధ్యమైనంత తొందరగా పెన్షనర్స్‌కు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని అన్నారు. బెనిఫిట్స్ పై కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రిటైర్డ్ పెన్షనర్లు సంఘటితంగా ఉద్యమించాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ పెన్షన్స్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నరసయ్య, జిల్లా అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు చల్లా మోహన్ రెడ్డి, సెక్రెటరీ ఇ. లింగయ్య, కోశాధికారి ఎన్. రాజేశం, సంయుక్త కార్యదర్శులు సి. సుధాకర్, కే. సుధాకర్, రాజారాం, మాజీ అధ్యక్షులు బొమ్మిడి భద్రయ్య, ఎల్ఎండి యూనిట్ అధ్యక్షు లు రావుల సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి మన్నే జయచందర్, ఉపాధ్యక్షులు శాంతికుమార్, దేవయ్య, క్యాషియర్ బి. మల్లయ్య, నాయకులు జి. సత్యనారాయణ, డి నారాయణరెడ్డి, కృష్ణా రెడ్డి, కొంపెల్లి రాజయ్య ఖయ్యూం, అస్సన్, సిద్దయ్య, పసుల రాధమ్మ లతో పాటు దాదాపు 70 మంది పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ అయ్యప్ప లక్ష పుష్పార్చన, కుంకుమ పూజ

**సూర్య,రాయికల్**



అభినవ శబరిమలగా పేరుగాంచిన రాయికల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం వేద పండితులు మునుగోటి సత్యనారాయణ శర్మ,సుధీర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య, అయ్యప్ప దీక్షా స్వాముల భగవాన్ నామ స్మరణ మధ్య అయ్యప్ప లక్ష పుష్పార్చన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు గావించి, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు,సాయప్ప ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు ఆధ్వర్యంలో,వైస్ చైర్మన్ చెన్నమనేని హిమవంతరావు పర్యవేక్షణలో మహా పడిపూజ కార్యక్రమం పూర్వ శబరిమల ఆలయ మేల్ శాంతి పి.ఎం.మనోజ్ ఎంబ్రాంత్రి సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం గణపతి హెూమం,అయ్యప్ప దీక్ష స్వాములచే లక్ష పుష్పార్చన,వేలాది మంది మహిళా మాతలచే కుంకుమ పూజ మహెూత్సవం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి వేడుకక రాయికల్,మల్లాపూర్,మేడిపల్లి,కోరుట్ల, ఖానాపూర్ మండలాల నుండి వేలాది మంది భక్తులు హాజరయ్యి,పూజ కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా రాయికల్,బీర్పుర్,సారంగ పూర్ ఎస్సై లు సుధీర్ రావు,కుమార స్వామి,దత్తాద్రిలు తమ 40మంది పోలిష్ సిబ్బంది తో కలిసి రక్షణ చర్య లు చేపట్టారు.ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిప ల్ వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి అచ్యుతరావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి,కౌన్సిలర్లు,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి,వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపిటీసీలు,వివిధ పార్టీల నాయ కులు, గురు స్వాములు సింగని రమేష్ చింతల అజయ్,బొంగొని శ్రీనివాస్,శ్రవణ్, వంద లాది మంది దీక్షా స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో మాతా రీసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున 8 ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని తెలి పారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్జీ-2 ఏరియాలో దీపాలంకరణ పోటీలు

## - ఉత్తమ గృహాల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ-2 డివిజన్‌లో దీపాలంకరణ పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహల పోటీలను నిర్వహించ నున్నట్లు ఏరియా డిజిఎం (పర్సనల్) & అధి కార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం 10.00 గంటల కు 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీలోని ఉత్తమ పర్యావరణహిత గృహల ఎంపిక కమిటీ సభ్యులు సందర్శనకు వచ్చి ఉత్తమ గృహాలను ఎంపిక చేస్తారని, కావున ఈ పోటీలో పాల్గొనే వారు ఈ నెల 19వ తేదీన సాయం త్రం 5.00 గంటలలోగా ఆర్జీ-2 ఏరియా పర్సనల్ విభాగంలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. వివరాలకు స్పోర్ట్స్ సూపర్వైజర్ ఏం.నరేందర్ రెడ్డి సెల్: 9392866099 ను సంప్రదించగలరని తెలిపారు. శుక్రవారం రోజున డా.ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు సాయంత్రం 5.00 గంటలకు 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలకు దీపాలం కరణ పోటీలు దీపాలంకరణ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి డా.ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి

**సూర్య మంథని**




మంథని పట్టణం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులు ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ, 26 వేలు అమలు చేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ విషయంలో కార్మికులు ఓపిక పట్టారని, యూనియన్ ఆధ్వర్యంలో అనేక రూపాలలో పోరాటాలు చేసిన, ప్రభుత్వం నుండి స్పందన లేదని అన్నారు. అలాగే మంథని మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి పెంచిన వెయ్యి రూపాయల వేతనం అమలు కావడం లేదని అన్నారు. అలాగే కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, దుస్తుల కూలి డబ్బులు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని, ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షత వహించగా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెటంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య మద్దతు తెలియ జేయగా, మున్సిపల్ యూనియన్ నాయకులు చేపకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, పోచమ్మ, భాగ్య, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి పుట్ట మధు మాటలు అర్ధరహితం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మాజీ జెడ్పిటిసి చైర్మన్ పుట్ట మధు మాట లు అర్ధరహితమని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పలిమెల మండలం లో ఎండి. కమ్రుద్దీన్ పేరుతో పట్టా భూములను కొనుగోలు చేసిన విషయంలో ఆరోపణలు అర్ధరహితం అని అన్నారు. ముత్తారం మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పేరు మీద 25 ఎకరాలు ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అలాగే ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి సొంత అన్న కూతురు అయిన పున్నం అనిత భర్త మధుకర్ రెడ్డిల పేరు పై ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చేశారు కదా ఇది వాస్తవం కాదా అని అన్నారు. మీ యొక్క బందువు అయిన బేగంపేట ఎక్స్ రోడ్డులో ఉన్న ఏం.రవీందర్ పేరు మీద 10 ఎకరాలు ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ కుమార్, వీరవేణ శ్రీని వాస్, అసంఘటిత కార్మిక నాయకుడు ఉడుత శంకర్, సిద్ధం రామనా రాయణ,పెరమల్ల ప్రసాద్, తాటి సతీష్, మల్లూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

## - ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయండి
## - జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుల డిమాండ్

**సూర్య-గోదావరిఖని**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు దీక్ష చేపట్టారు. ముందుగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి ఘటించారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార స్వామి, బీఆర్ఎస్ అనుబంధ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మురళీధర్ రావు దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికుల వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్నా ఆ హామీల ఊసే లేదని, 2వ పి.ఆర్.సి ప్రకారం నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాల్సి ఉండగా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదని అన్నారు. అదే విధంగా 11వ పి.ఆర్.సి.ప్రకారం కేటగిరీల ఆధారంగా నెలకు రూ.19వేల నుండి రూ.30,040 వరకు వేతనం నిర్ణయించారని ఇది కూడా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఆ తీర్పు కార్మికులకు అందని ద్రాక్షగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంవత్సరానికి 15 సెలవులు ఇవ్వాల్సి ఉండగా అవి కూడా ఇవ్వడం లేదని, కార్మికులకు రక్షణ పరికరాలు, చీపుర్లు, బెల్లం ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని ప్రశ్నిం చారు. ఇటువంటి పరిస్థితుల్లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వేత నాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలపై మాట్లాడడం సంతోషంగా ఉందని, ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వి.నాగమణి, కిషన్ నాయక్, రాధ కృష్ణ, ఈ.రాజమల్లు, శేఖర్, సంతోష్, శోభన్, సారయ్య, స్వరూప, సునీత, శారద, రాణి, అంజయ్య, రూప, పద్మ, లత, రాజేందర్, మల్లమ్మ, రవి, చంద్రయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా రెస్క్యూ కాంపిటేషన్ పోటీలలో సింగరేణి రెస్క్యూ రిలే-బి జట్టు ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆలిండియా రెస్క్యూ కాంపిటేషన్ పోటీలలో సింగరేణి రెస్క్యూ రిలే-బి జట్టు ప్రతిభతో బుధవారం మొదటి స్థానం సాధించింది. ఝార?ండ్ రాష్ట్రంలోని దన్బార్ పట్టణంలో బీసీసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రెస్క్యూ కి కాంపిటేషన్ పోటీలు-2024 జరుగుతున్నాయి. ఈ పోటీలలో దేశంలోని మెటల్ అండ్ బొగ్గు గనులకు చెందిన 32 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 5 మహిళా జట్లు కూడా పాల్గొన్నాయి. కాగా గ్రూప్ 'బి' జట్టుకు అడ్రియాల గని సీని యర్ అండర్ మేనేజర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏడుగురు టీం సభ్యు లు తమ ప్రతిభను చాటారు. రెస్క్యూ రిలే ఎక్సర్ సైజ్ విభాగంలో స్ట్రెంత నింగ్, లిఫ్టింగ్, ఫైర్ ఫైటింగ్, మంటలు ఆర్పడం, చిన్న గ్యాలరీ లలో రక్షణ ప్రతిభ, దిమ్మెలు కట్టడం, పలు విభాగాల్లో ప్రతిభ ను చాటి మొదటి స్థానం సాధించారు. సింగరేణి సంస్థ రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెస్ట్ సూపర్డెంట్ బింగి మాధవరావు, టీం మేనేజర్లు మూర్తి,రాజేందర్ రెడ్డి తో పాటు సింగరేణి గ్రూప్ 'ఏ' జట్టుకు కెప్టెన్ గా కేకే ఓపెన్ కాస్ట్ హెడ్ ఓవర్ మెన్ కే. గణేష్ రామన్ (కెప్టెన్), పీ. శ్రీకాంత్, పీ.కుమార స్వామి,ఐ.లక్ష్మణ్,ఎస్.కే. ముదాసీర్ అలీ,జీ. రాకేష్, డీ. సాయి తేజ,కే.పూర్ణచందర్ సభ్యులు, గ్రూప్- 'బి' జట్టుకు అడ్రియాల గని సీనియర్ అండర్ మేనేజర్ కే.అనిల్ కుమార్ (కెప్టెన్),మురళి కృష్ణ (వైస్ కెప్టెన్), ఆర్.శ్రీకాంత్, రమేష్, యూ.శ్రీకాంత్, వెంకట సాయి, భాను ఇక్కడికి వెళ్లారు. వారు తమ సత్తాను చాటి విజేతలుగా నిలిచిన రెస్క్యూ సభ్యులను సంస్థ సీ అండ్ ఎండీ నునావత్.బలరాం నాయక్,డైరెక్టర్ లు జి.వెంకటేశ్వర్ రెడ్డి,డి. సత్యనారాయణ రావు, కో-ఆర్డినేషన్ జీఎం ఎస్.డి. ఏం.సుభాని,సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, డి.లలిత్ కుమార్, బండి వెంక టయ్య, నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, మునిగంటి శ్రీని వాస్, దేవేందర్, అల్లి రాజేశ్వర్ రెడ్డి, దుర్గం రాంచందర్, కె.హెచ్.ఎన్. గుప్తాలు అభినందించారు.

# రెస్క్యూలో 25 ఏళ్ళు రిస్క్ చేసిన వారికి అవార్డులు ప్రదానం

## - ఈ నెల 20న 28 మందికి దన్బార్‌లో సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో రెస్క్యూ లో 25 ఏళ్ళు రిస్క్ చేసిన వారిని డిజిఎంఎస్‌తో పాటు సింగరేణి యాజమాన్యం గుర్తించింది. సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పని చేస్తున్న ఉద్యోగులు ప్రత్యేకంగా రెస్క్యూ టీంలలో పనిచేస్తారు. సింగరేణి రెస్క్యూ సేవలకు 25 వసంతాలు నిండిన సందర్భంగా 25 సంవత్సరాలు సేవలు అందించిన 28 మందిని గుర్తించారు. ఇందులో రామగుండం రీజియన్ నుంచి చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం, నీలం రవి, బత్తుల రమేష్, రఫీ, ఆకుల కృష్ణమూర్తి, మదికంటి శ్రీనివాస్, పెరల శ్రీనివాస్, కాంతల మల్ల రెడ్డి, కాసిం, లింగ రావు, కట్కూరి రవీందర్ రెడ్డిలు ఎంపికయ్యారు. 28 మందికి ఈ నెల 20వ తేదీన ఝార?ండ్ రాష్ట్రంలోని దన్బార్ పట్టణంలో బీసీసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రెస్క్యూ కాంపిటేషన్ పోటీలు-2024 లో జరిగే కార్యక్రమంలో సన్మానించి అవార్డు అందచేయనున్నారు.

**- హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్ కు అభినందనలు**

రెస్క్యూ సేవలకు 25 వసంతాలు నిండిన సందర్భంగా సింగరేణి సిబ్బందికి అవార్డు ప్రదానం చేయడం జరుగుతుంది.ఇందులో సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పనిచేస్తు రెస్క్యూ సర్వీసులో 25 వసంతాలు పూర్తి చేసుకున్న వారిని ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేయడం జరుగుతుంది. ఇందులో ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్ అవార్డు అందుకోసం పట్ల ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఓసీపీ-2 ప్రాజెక్టు అధికారి చిట్టా వెంకటరమణ, అడ్రియాల ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఎస్ఓఎం కెవి.రామారావు, ఆర్జీ-3 ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# 9వ రోజుకు చేరిన నిరవధిక సర్వ శిక్ష అభినయ్ ఉద్యోగుల సమ్మె

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమను పర్మినెంట్ చేయాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. నిన్నటి రోజు ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్ఏ దీక్షల శిబిరంలో పాల్గొన్న హైమావతి అనే ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందగా వారికి సిరిసిల్ల ఎస్ఎస్ఏ యూనిట్ ప్రాగాఢ సనుభూతిని వ్యక్తం చేశారు.ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రగుడు అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి పర్మినెంట్ చేయాలని వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచండి

## - బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఢిల్లీలో స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సమావేశం బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఎంఎస్ సంఘం జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్త బొగ్గు గనులలో 80 మంది ఉద్యోగులు విధి నిర్వహణ గని ప్రమాదాల్లో మరణించారని, ప్రమాదాలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపరిహారం పెంచాలని, మైనింగ్ ఏరియాల సరిహద్దులలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని కోరారు. సిఎంపిఎఫ్ కుంభకోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, పెన్షన్ ఫండ్ నష్టాల్లో పోకుండా చర్యలు వెంటనే చేపట్టాలని, మెరుగైన వైద్య సదుపాయం కోసం అన్ని కంపెనీలలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం, నివాసం కొరకు పాత క్వార్టర్స్ బదులు, నూతన నవీకరణ క్వార్టర్స్ నిర్మించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# యు.రాములు స్మారక స్థూపాన్ని కూల్చడాన్ని నిరసిస్తూ ధర్నా

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మెడికల్ కళాశాల రోడ్డు వెడల్పులో భాగంగా ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు దివంగత యు.రాములు స్మారక స్థూపాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ బుధవారం ఐఎఫ్ టీయు, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ కార్మిక నాయకుడు, విప్లవ ట్రేడ్ యూనియన్ ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి యు.రాములు 2004 లో హత్య చేయబడ్డాడని, అతని జ్ఞాపకార్థం స్మారక చిహ్నంగా మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ప్రజలు, కార్మికు లు స్వచ్ఛందంగా విరాళాలతో స్తూపాన్ని నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా మార్చి 14న కార్మికులు, ప్రజలు తమ నాయకుడి సేవలు కొనియాడుతూ నివాళులు అర్పిస్తూ వర్ధంతి సభను జరుపుకోవడం జరుగుతుందని, రోడ్ల వెడల్పు కోసం మున్సిపల్ అధికా రులు ఆయన స్థూపాన్ని తొలగించడం కార్మికుల, ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అతి ఉత్సాహంతో ఎలాంటి సమాచారం లేకుండా తెల్లవారుజామున స్థూపాన్ని కూల్చడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి, విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించి తమ నాయకుడి స్మారక స్థూపాన్ని నిర్మించి ఇవ్వాలని రాజన్న డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ కమిషనర్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఇంకా ఈ ధర్మ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టీయూ నాయకులు ఏ.వెంకన్న, ఈ.నరేష్, చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, ఆర్.రాయమల్లు, సమ్మెట తిరుపతి, ఎం.కుమార్, అజయ్, వి.మల్లేష్, శ్రీనివాస్, ఎం.కొమురయ్య, జి.వెంకన్న, రాజ కొమురయ్య, ఐ.సాంబయ్య, కుమార్, సమ్మయ్య, సదానందం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామానికి చెందిన దాసరి సునీల్ అనే వ్యక్తి సారంగాపూర్ మండలం లో లక్ష్మీదేవి పల్లి గ్రామానికి పని నిమిత్తం వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో లక్ష్మీదేవి పల్లి నాయకపు గూడెం అటవీ ప్రాంతంలో చీకటి సమయంలో తన ద్విచక్ర వాహనం డివైడర్ కు ఢీకొన్నారు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సునీల్ కు తీవ్ర గాయాలయ్యాయి. రహదారిపై ప్రయాణం సాగించే వాహనదారులు గమనించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వం ధవాఖాకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా చీకటి సమయం కావడంతో డివైడర్ కి ఢీకొన్నాడ లేక ఎవరైనా ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టి పరారయ్యారా అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# పోచమ్మ బోనాలతో ఎస్ఎస్ ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తొమ్మిదవ రోజు పోచమ్మ బోనాలతో, పోతరాజు వేషాలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. అనంతరం బోనం సమర్పించారు. 9వ రోజు నిరవధిక సమ్మెకు తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఈసీ మెంబర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మినిమం టైమ్ స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర,బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత,బి రమాదేవి,ఎన్ పూర్ణిమ గౌతమి,పి.మాధవి,పి కిరణ్ జ్యోతి,ఎం స్వప్న, ఏ సునీత,పి కవిత, వై.భార్గవి,ఇ.లావణ్య,కే. సుప్రియ,కే.రజిత, జి పుష్కరాణి,కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## చదరంగ పోటీలలో సెయింట్ జార్జ్-CBSE విద్యార్థుల ప్రతిభ

**,సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE)లో చదువుతున్నటువంటి విద్యార్థులు ఆదివారం రోజున జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలలో ఎనిమిదవ తరగతి నుండి నలుగురు విద్యార్థులు పాల్గొనగా అశ్విత్ వర్మ మరియు వర్షిత్ లు అద్భుతంగా ఆడి ర్యాంకింగ్ పాయింట్లతో పాటు మూడవ మరియు నాల్గవ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, చదరంగంలో ఎత్తుకు పై ఎత్తు వేసే ఆలోచన శక్తి పెంపొందుతుంద ని, విద్యార్థులు చదరంగంపై దృష్టి సాధించాలన్నారు. చెస్ కోచ్ అనూప్ ని విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్రస్థాయి బయలాజికల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

**సూర్య సారంగాపూర్**

రాష్ట్ర స్థాయిలో ఈనెల 28 నుంచి జరిగే బయలాజికల్ టాలెంట్ టెస్ట్ కి సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అల్లెపు రాజవర్ధన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సారంగాపూర్ పాఠశాల విద్యార్థి రాజవర్ధన్ ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సైన్స్ టాలెంట్ కు ఎంపికయ్యారు. అల్లిపురాజ వర్ధన్ అనే విద్యార్థి సైన్స్ టీచర్ గైడ్ సుద్దాల శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరచగా బుధవారం జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మ్యాథమెటిక్స్ స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాము ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మ్యాథమెటిక్స్ లో అవలేమీర్చాల్సిన టెక్నిక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి

**సూర్య జమ్మికుంట**



ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ వెంటనే చేపట్టాలని జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య విజ్ఞప్తి చేశారు ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రత్యేక పర్యటన చేస్తూన్న ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమిమ్ అక్తర్, రిటైర్డ్ జస్టిస్ లను కలిసి ఏబిసిడి వర్గీకరణ చేయాలని మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వ్యాప్తంగా అంటే రాష్ట్రము యూనిట్ గా వెంటనే అమలు చేయాలి అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి చెందే విధంగా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి అట్టి కులాలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మట్టిల తిరుపతి, మారేపల్లి ప్రభాకర్, మోరె కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపుల ప్రకటన పట్ల హర్షం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను త్వరలో దశలవారీగా చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించడంతో పట్ల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈబీసీ, మైనార్టీలకు సంబంధించిన స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్ చార్జీలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నార న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి, విద్యార్థులను ఆదుకోవాలని, విద్యా శాఖకు మంత్రిని నియమించి, రాష్ట్ర బడ్జెట్ లో విద్యా శాఖకు 40 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని ఓం ప్రసాద్ డిమాండ్ చేశారు.

## సాయిబాబా మందిరంలో ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య మానకొండూర్**



మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాబా ఆలయాన్ని సుందరీకరణంగా పూలమాలలతో అలంకరించి బాబా వారిని ప్రత్యేక అలంకారలతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ఆలయ వ్యవస్థాపకులు వాల అంజుత్ రావు హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బాబాకు అభిషేకాలు, కుంకుమార్చన,కాగడ హారతి,పల్లకి సేవ,గణపతి హెూమం,దత్తాత్రేయ సాయి బాబా మూల మంత్రం హెూమం, ప్రత్యేక పూజలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాల అంజుత్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాబా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీ సాయిబాబా ఆయలం నిర్మించి సరిగ్గా 3 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ సాయినాధుని కృపతోని వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి. మొక్కులు తీర్చుకొని శ్రీ బాబా కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ చైర్మన్ వాల అంజిత్ రావు, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ చలిగంటి సంపత్, ముల్కల సుధ రాణి,ముక్కెర సతీష్ కుమార్, రామకృష,రావుల రవి,పెద్ద రావుల రవి, సంపత్ రెడ్డి తదితరులు భక్తులు పాల్గొన్నారు..

## పీహెచ్‌డీ పూర్తి చేసిన అధ్యాపకులను ఘనంగా సన్మానించిన అధ్యాపకుల సంఘం

**సూర్య కొత్తపల్లి**



స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్ ,గణిత శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ టి స్వరూప రాణి ఇటీవల పీహెచ్డీ ని పూర్తిచేసిన శుభ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజయ్య వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుకోవల శ్రీనివాస్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేళ్ళ సంజీవ్, మధు రాజేష్, ఎలిజబెత్ రాణి డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కే కిరణ్ మై, డాక్టర్ బి ప్రకాష్, డాక్టర్ బోర్ల వెంకటేశ్వర్లు,రవీందర్రావు, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మామిడిపల్లి సత్య ప్రకాష్,డాక్టర్ సునీత, ఏ స్వరూపారాణి, లత, మృదుల, గోపి, సమత, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోరుట్ల సి.ఐ,ఎస్సైలను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జగిత్యాల జిల్లా,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కోరుట్ల సీఐ,ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గా కోరుట్ల సీఐ,ఎస్సై లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు సీఐ, ఎస్సై లకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ కట్కం చంద్ర శేఖర్, మూసీన్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శులు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, కడకుంట్లా గంగాధర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్,ఎం.డీ రీజ్వన్ పాషా, చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

**సూర్య తిమ్మాపూర్**



ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రత్యేక పర్యటన చేస్తూన్న ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమిమ్ అక్తర్, రిటైర్డ్ జస్టిస్‌ని కలిసి ఏబిసిడి వర్గీకరణ చేయాలని వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వ్యాప్తంగా అంటే రాష్ట్రము యూనిట్ గా వెంటనే అమలు చేయాలి అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి చెందే విధంగా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి అట్టి కులాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కోయాడ మురళి,సముద్రాల మల్లేష్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఖోఖో విభాగంలో సారంగాపూర్ రెండవ స్థానం

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా బాలికలు ఖోఖొ విభాగంలో జిల్లాస్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు మండల విద్యాధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కోకో బాలికల విభాగంలో ద్వితీయ స్థానం పొందిన క్రీడాకారులను పలువురు అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలో పాల్గొని సారంగాపూర్ మండలాన్ని మంచి పేరు తెచ్చేందుకు క్రీడాకారులు దోహదపడాలని మండల విద్యాధికారి కిషోర్ అన్నారు. పిఈటిలు రవీందర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# బ్రహ్మా కుమారీస్ కోరుట్ల సేవాకేంద్రం రజతోత్సవాలు

**సూర్య- కోరుట్ల**



ప్రజాపిత బ్రహ్మా కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం, కోరుట్ల శాఖ రజతోత్సవాల సందర్భంగా సంస్థ హైదరాబాద్ సబ్ జోన్ ఇన్ చార్జ్ రాజయోగిని బ్రహ్మా కుమారీ కుల్దీప్ దీదీజీ కోరుట్ల నగరానికి విచ్చేయగా నగరం లోని నంది చౌక్ వద్ద మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ దంపతులు వారికి ఘన స్వాగతం పలికారు. వారితో పాటు బ్రహ్మా కుమారీస్ కోరుట్ల శాఖ ఇన్ చార్జ్ బి. కే రాజేశ్వరి, కరీంనగర్ బ్రహ్మా కుమారీస్ ఇన్ చార్జ్ రాజయోగిని బ్రహ్మా కుమారీ విజయ , సంస్థ సేవాధారులు, సభ్యులు పుష్ప గుచ్ఛాలను సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం స్వాగత గానాలు, సందేశాత్మక గీతాల శకటంతో , శివ ధ్వజాలతో అలంకరించిన మోటర్ సైకిళ్ళ స్వాగత రాలీ తో దీదీజీ ని సంస్థ సభ్యులు కల్లూర్ లోని శివ సాయి ప్రెస్టీజ్ పార్క్ నందు నిర్మించిన విశ్వ కల్యాణి భవనమునకు తీసుకెళ్లారు. పార్క్ గేట్ నుండి సేవాకేంద్రం వరకు కలశాలతో, బతుకమ్మ ఆటలతో, పంచ తత్వాల వేషధారణ తో సంస్థ సభ్యులు శోభ యాత్ర తో స్వాగతం పలికారు. సాయంకాలం పుర ప్రముఖుల కోసం విశ్వ కల్యాణి భవనములో సుఖ శాంతుల కోసం ఆశీర్వాదాలను ఇవ్వడం, ఆశీర్వాదాలను తీసుకోవడంఅను అంశం పై జరుగబోవు ఆత్మీయ స్నేహ సమ్మేళనమునకు పురప్రముఖులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్ఏ డా. కల్వకుంట సంజయ్ ముఖ్య అతిథిగా, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అనిల్ , ఆర్డిఓ జివాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగ్ రావు , మాజీ ఎంపీపీతోట నారాయణ గారు, మాజీ జెడ్ పి టి సిదారిశెట్టి లావణ్య రాజేష్ , కల్లూర్ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య , మాజీ ఎంపీటీసీ చిట్నేని లతా రమేశ్ , బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్ గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. గురు వారం రోజు ఉదయం బ్రహ్మా కుమారీ సభ్యుల కోసం రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తా మని వారు తెలిపారు.

# ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి... పి.జయలక్ష్మి

**సూర్య సిరిసిల్ల టౌన్**



శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది.సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద బస్సు జాత బృందానికి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు స్వాగతం పలికారు.అనంతరం సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలి కళ్యాణ భవనం వరకు పెద్ద ఎత్తున బతుకమ్మ బోనాలతో ఆశ వర్కర్లు ర్యాలీగా తరలి వెళ్లారు.అనంతరం పద్మశాలి కళ్యాణ భవనంలో బహిరంగ సభ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షతన నిర్వహించారు.బస్ జాత బృందంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.జయలక్ష్మి, ఆర్.నీలాదేవి,కోశాధికారి గంగమణి,ఉపాధ్యక్షులు ఆర్ సాధన,రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ,రాష్ట్ర నాయకురాలు బాలమణికి విప్లవ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయ లక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్ వేతనం 18000 నిర్ణయం చేయాలని,ఇతర సమస్యలను పరిష్కరించాలని డిసెంబర్ 15 నుంచి 31 వరకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కోడం రమణ,జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సూరం పద్మ,సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ అన్నల్దాస్ గణేష్,ఎలిగేటి రాజశేఖర్,గురజాల శ్రీధర్,ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి, యూనియన్ కార్యదర్శి జయశీల సిఐటియు నాయకులు బిక్షపతి,లక్ష్మణ్,సంపత్, పోచమల్లు జిల్లాలోని మొత్తం 15 పీహెచ్సీల లీడర్ల తో పాటు దాదాపు 400 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాల ఏర్పాటుకు కృషి చేస్తా

### - బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రావణి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరైన 4 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్నూరు కాపు సంఘ భవనానికి బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి భోగ శ్రావణి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి గ్రామాలలో కుల సంఘాల బలోపేతంకై భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించడం జరుగుతుందని ఆమె అన్నారు.బజెపి పార్టీ అన్ని కులాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నదని ఆమె అన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కోల రంజిత్ అనే యువకుడు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించగా అతనిని శ్రావణి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బీజేపీ అధ్యక్షులు అన్నవేని వేణు,మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,నాయకులు కోల శంకర్,బందరి సాయి రాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోల రాజు, కార్యవర్గ సభ్యులు,స్థానిక బూత్ అధ్యక్షులు, మండల పదాధికారులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంబీర్ పూర్ పాక్స్‌ను సందర్శించిన డిసివో

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గంబీర్ పూర్ పి ఎ సి ఎస్ కేంద్రం ను బుధవారం జిల్లా కో ఆపరేటివ్ అధికారి మనోజ్ కుమార్ సందర్శించారు. సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వరి కోనుగోలు రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయనను పాక్స్ అధ్యక్షుడు దాసరి గంగాధర్ శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాక్స్ వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి, సి ఈ వో విజయ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా సిఎం కప్ క్రీడలకు కళాధార పాఠశాల విద్యార్థులు

**సూర్య కథలాపూర్**



జిల్లా సిఎం కప్ క్రీడలకు మండలంలోని కళాధార పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పండెంట్ గడ్డం దివాకర్ తెలిపారు. వారం రోజులు క్రితం మండల కేంద్రంలో జరిగిన క్రీడలలో హైందవి, రిశ్వాంత్, చరణ్ లు ప్రతిభ కనబరిచి జిల్ల స్థాయి క్రీడలకు ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మా కుమారీస్‌లకు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య -కోరుట్ల**



ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం రెండు తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి దాది కుల్దీప్ దిది గని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం అనిల్ లావణ్య బుధవారం కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా వద్ద స్వాగతం పలికారు. అనంతరం బైక్, కార్లతో, మంగళ వాయిద్యాలు కలశాలతో ర్యాలీగా వెళ్లి నూతనంగా నిర్మించిన భవనానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ విజయలక్ష్మి , మనిషా, కోరుట్ల ఇంచార్జ్ రాజేశ్వరి, బ్రహ్మకుమారీలు, కుమారులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ పోరాటాలు ఎనలేనివి

### - సీపీఐ ఇంచార్జ్ కడారి రాములు

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో మంగళవారం సీపీఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా కడారి రాములు మాట్లాడుతూ 100 సంవత్సరాల సీపీఐ పార్టీ పోరాటాలు ఎనలేనివని, ఈ ప్రాంతంలో కూడా సీపీఐ ఎమ్మెల్యేగా రాజేశ్వర్ రావు చేశారని,పేదలకు భూములు పంచడంలో,ఇండ్ల నిర్మాణంలో ,హక్కుల పోరాటాల్లో సీపీఐ పార్టీ ప్రజా భాగస్వామ్యం ఎనలేనిదని, గతంలో ఈ ప్రాంతంలో దళితులకు,మైనార్టీలకు భూములు ఇచ్చారని గుర్తు చేశారు. గత బీఆరెస్ వాటిని అర్హుల నుండి కాజేసిందని, వెంటనే కాంగ్రెస్ పార్టీ విచారణ చేసి హక్కు దారులకు ఇవ్వాలని అన్నారు. గత బీఆరెస్ పార్టీ వేములవాడ గుడి చెరువును పార్కింగ్ గా మార్చి డవలప్ చేస్తామని, వందలాది కోట్లు అభివృద్ధికి ఇస్తామని చెప్పారని, కనీసం బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేయలేక పోయారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే వేములవాడ అభివృద్ధికి నిధులు కేటాయించి గుడిని ఈ ప్రాంతన్ని డవలప్ చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో సర్పంచులుగా,వార్డ్ మెంబర్లుగా సీపీఐ పార్టీ అభ్యర్థులను నిలబెడతామని, ప్రజాసమస్యలపై పోరాడే సీపీఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి పట్టణ కార్యదర్శి, శ్రీరాముల నర్సయ్య, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి ఎల్ల దేవరాజ్, కోరేపు శ్రీను, కోరేపు క్రాంతి, జయారపు గంగయ్య, దర్రా మల్లేశం, కుమ్మరి ప్రశాంత్, తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానిస్తారా?

### -సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో ఈరోజు అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమైనవని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు అమిత్ షా కేంద్ర హోం మంత్రి కాగలిగేర అనే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు. బిజెపి నాయకులకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని వారికిఉన్నదల్లా మనువాద సంస్కృతి మాత్రమేనని జువ్వాడి కృష్ణారావు అన్నారు. బిజెపి నాయకులు రాచరిక పాలన కోరుకుంటున్నారని రాజులు కాకుండా ప్రజలు పాలకులుగా మారే వ్యవస్థ భారత రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులకు చిన్నచూపు ఉందని అన్నారు. భరత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని జువ్వాడి కృష్ణారావు అన్నారు. విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రణయ్ ,వాసం అజయ్, హరీష్మక్కెర రాజేష్ ,సందీప్, రిజ్వాన్, వెంకటరెడ్డి, మేకల నరసయ్య ,తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నారు మడులను పరిశీలించిన వ్యవసాయాధికారి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట, గంబీర్ పూర్ గ్రామాల్లోని నారు మడులను బుధవారం మండల వ్యవసాయాధికారి యోగిత పరిశీలిం చారు. రే సందర్భంగా రైతలతో ఆమే మాట్లాడుతూ వరి కాండం తొలుచు పురుగు నివారణకు పలు రకాల సూచనలు చేశారు. వరి నాట్లు వేసే ముందు నారు కొనలను తుంచి వేయడం వల్ల కాండం తొలుచు పురుగును నివారించవచ్చని, అలాగే నాట్లు వేసే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే రెండు గంటల నారు మడికి 800 గ్రాముల కార్టాప్ హైడ్రో క్లోరైడ్ గుళికలను వేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎ ఈ వో అనిల్, రైతులు ఉన్నారు.

# కోడెలపై స్పష్టత ఇవ్వాలి

## - బిఆర్ఎస్ నేత వెంగళ శ్రీకాంత్ గౌడ్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న కోడలపై స్థానిక ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అత్యంత ప్రీతికరమైన మొక్కు కోడెమొక్కులతో ఏటా కోడే మొక్కుతో కోట్ల రూపాయలలో రాజన్నకు ఆదాయం చేరుకుంటుందని, కానీ ఆదాయం తీసుకువచ్చే కోడెకు మాత్రం రక్షణ కరువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న కోడెల విషయం పక్కనబెట్టి వ్యక్తిగత విషయాలు తీస్తూ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మంత్రి కొండా సురేఖ సిఫారసు చేసిన కోడెల పంపిణీ సక్రమమా, అక్రమమా మీరే తేల్చి చెప్పాలని, ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి స్పష్టత ఇవ్వకపోగా, బీఆరెస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీఆరెస్ రాష్ట్ర నాయకులు




ఏనుగుల రాకేష్ రెడ్డి కోడెల మృతిపై శాంతి హోమం జరుపగా ఆ విషయాన్ని డైవర్ట్ చేయాలని కాంగ్రెస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, అలాగే సీఎం సభలో భోజనాల పేరిట ప్లేటుకు 32వేల చొప్పున బిల్లులు వేసి రాజన్న ఈవోకు పంపిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. మూడో విడత కోడెల పంపిణీ జిల్లా కలెక్టర్ కు తెలియకుండా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారని, దీనిపై కలెక్టర్ అధికారులపై రివ్యూ సమావేశం నిర్వహించి, ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన ప్రజలందరికీ తెలుసని గుర్తుచేశారు. తెలంగాణ లోనే శైవ క్షేత్రంగా పేరుగాంచిన రాజన్న ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టార్ హోటల్ గా మార్చిన ఘనత దక్కిందన్నారు. కాంగ్రెస్ చేసిన పాపాలు పోవాలంటే రాజన్న ఆలయ ధర్మగుండంలో నిండా మునిగి తడి బట్టలతో రాజన్న ముందు పొర్లుదండాలు పెట్టి మమ్మల్ని క్షమించు రాజన్న అని వేడుకోవాలని సూచించారు. అనంతరం పోతూ అనిల్ కుమార్ మాట్లాడుతూ నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు ఆనాడు ఏ పార్టీలో ఉన్నారో ఆ ప్పుడు రేవంత్ రెడ్డి మీద ఏం మాట్లాడారో మాకు తెలుసని, ఒకసారి వీడియో చూస్తే మీకే అర్థమవుతుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు లిక్కిడి మహేందర్, వాసాల శ్రీనివాస్, సుంకపాక రాజు, ఎస్.కె పర్వేజ్, మంతే సందీప్, దురిశెట్టి ప్రేమ్ చారి, బూర రాజశేఖర్, ఎండి రఫిక్, వెంకట సాయి, తీగల హరీష్, చీటి సంధ్యారాణి, రాకేష్, తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల డిపో సందర్శించిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోస్ షా ఖాన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోస్ షా ఖాన్,రీజినల్ మేనేజర్ బి.రాజు డిప్యూటీ ఆర్ఎంఓ భూపతి రెడ్డి,డిప్యూటీఆర్ఎం లు బుధవారం రోజున సిరిసిల్ల డిపోను సందర్శించారు.డిపో మేనేజర్ ఏ.ప్రకాష్ రావు వారికి బస్సుల రూట్ల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోస్ షా ఖాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని,అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్లు,ఆఫీస్ సూపర్వైజర్లు,గ్యారేజ్ సూపర్వైజర్లు,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మూడు గ్రామాల అంగన్ వాడి భవనాలకు భూమి పూజ**

**- సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



పేదవాడికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి లింగన్నపేట మల్లారెడ్డిపేట గ్రామాలలోఅంగన్ వాడి భవన నిర్మానాలకు నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కేకే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడే తర్వాత మండలానికి 12 అంగన్ వాడి భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముచ్చర్ల గ్రామానికి రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం సబ్ సెంటర్ భవనం మంజూరయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో టీచర్ల రిటైర్మెంట్ తప్ప రిక్రూట్మెంట్ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేదవాడికి విద్య దూరం కావద్దని ప్రభుత్వ పాఠశాల లోనే పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో 55 రోజుల కాలంలోనే డీఎస్సీ ప్రకటించి 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని మిగతా ఖాళీలు ఉన్న పోస్టులను కూడా మార్చి ఏప్రిల్ నెలలో భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన పేదవాడికి కావలసింది విద్య వైద్యం అందించటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్ ఎంపీడీవో రాజేందర్ ఎంపీ ఓ రాజేశ్వర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి సూపర్వైజర్ రేణుక తో పాటు అంగన్వాడీ టీచర్లు ఏఎంసీ డైరెక్టర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆర్థిక ఇబ్బందులు అనారోగ్యంతో సిరిసిల్లలో నేత కార్మికుడు బలం మరణ మరణం పొందాడు.ఆరు నెలలుగా పనులు లేకపోవడంతో అనారోగ్యానికి గురై సరిపడా డబ్బులు లేకపోవడంతో మానసిక వేదనకు గురై నేత కార్మికుడు ఆత్మహత్యకు కల్పడ్డాడు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బివై నగర్ కు చెందిన కార్నతం శ్రీనివాస్ బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.శ్రీనివాస్ పవర్ లూమ్ కార్మికునిగా పనిచేస్తున్నాడు.గత కొంతకాలంగా అరోగ్యం సహకారించకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య పిల్లలు గతంలో ఇంటి నుండి వెళ్లిపోయారు.తల్లి లలిత వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల నిప్పు రవ్వలు అంటుకొని పశుగ్రాసం దగ్ధం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని నాలుగో వార్డ్ మహాలక్ష్మి వీధిలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు అంటుకొని పశుగ్రాసం దగ్ధమైన ఘటన బుధవారం చోటు చేసుకోవడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మహాలక్ష్మి వీధికి చెందిన పిల్లి నరసయ్య అనే రైతుకు చెందిన వరిగడ్డి కట్టల పైన విద్యుత్తు నిప్పురవ్వలు పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో పశువుల మేతకు ఉంచిన వరిగడ్డి కట్టలు దగ్ధమైందని రైతు నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విద్యుత్ శాఖ అధికారులు కరెంటు తీగలను సరి చేశారు నష్టపోయిన రైతుకు విద్యుత్ శాఖ న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## ఫోటోగ్రాఫర్ శివ కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య-పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లి మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అడెపు శివ(22) గత పన్నెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా, బుధవారం మండలంలోని ధర్మాబాద్ గ్రామంలో వారి కుటుంబం సభ్యులకు జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సహకారంతో 43,500/-రూ. ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పెద్దపల్లి లక్ష్మన్,రంగు మోహన్,చింతల శ్రావణ్,కీర్తి అనిల్,సదయ్య,చందులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజానాయకునిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**



ప్రజానాయకుడు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శిస్తే, వేములవాడ నియోజకవర్గ ప్రజలు త్వరలోనే చల్మెడ నుకరీంనగర్ కు పంపిస్తారని కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆరోపించారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీకెండ్ టూర్లకు నియోజకవర్గానికి వచ్చే చల్మెడ.. ప్రజా నాయకుడు ఆది శ్రీనివాస్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప అభివృద్ధి కానరావడం లేదని చల్మెడ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, డైరెక్టర్లు వెంగలి వెంకన్న, మహమ్మద్ అజీమ్, చారి,శంకర్,సదానందం,రమేష్ రెడ్డి,శ్రీనివాస్, రవీందర్,భాస్కర్,లింబయ్యబోయిని దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక హాజరైన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందాల శ్రీనివాస్ కూతురి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ జె.బి.ఎస్ బస్సులను గ్రామాలకు నడపాలని వినతి

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం హైదరాబాద్ - మద్రిమడ్ల- హైదరాబాద్ బస్సును (హైదరాబాద్,సిరిసిల్ల,ఎల్లరెడ్డిపేట, వీర్నపల్లి, గర్జనపల్లి మీదుగా మద్రిమడ్ల) వరకు నడపాల, కోరుట్ల డిపో బస్సును అడవి పదిర, ఎల్లిగడ్డ మీదిగా నడపాలని అదే విధంగా మద్రిమడ్ల వరకు నడిచే వేములవాడ డిపో బస్సును వీర్నపల్లి మండల కేంద్రం వరకు ఈ రూట్లలో నడిపి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కరీంనగర్ ఆర్టీసి ఈడి ఖుస్రో షాఖాన్ రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి కాంగ్రెస్ నాయకులు మానువాడ భూమయ్యకు మండల ప్రజలు విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించినారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు, రీజినల్ డిప్యూటీ ఆర్.ఎం, భూపతి రెడ్డి, పర్సనల్ మెయింటనైన్స్ మేనేజర్ సత్యనారాయణ, సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు, కంట్రోలర్ ఎల్. రాంరెడ్డి నాయక్ , తిరుపతి నాయక్, గజ్జెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణారావు జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పుణుగోటి కృష్ణారావు జన్మదిన వేడుకలను హిమ్మత్ రావు పేట గ్రామంలో కృష్ణారావు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగ కృష్ణారావు అభిమానులు మాట్లాడుతూ కొడిమ్యాల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు అని గుర్తు చేశారు. పదవి లో ఉన్న లేకున్నా ప్రజా సేవకు అంకితం అయిన మండలం లో ఏకైక నాయకులు పుణుగోటి కృష్ణారావు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు ఎగుర్ల తిరుపతి, బొడ్డు విజయలక్ష్మి రమేష్, మల్యాల అనిత నరేష్,గరికంటి మల్లేశం, స్వామిరెడ్డి,మహిపాల్, పిల్లి మల్లేశం,నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి



**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చిన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు, బుధవారం సి ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని పేదల తోటి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తున్న సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని పారదర్శకంగా ఉండాలని వివరించారు. గత ప్రభుత్వం లో పాదయాత్రల పేరున ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు. వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులిపేసినారు ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో ఓట్లలో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇల్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించింది సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు. సిపిఐ పట్టణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము గుర్తించిన వారికి ఆరులైన పేదలుగా సర్వే జరిపి ఇవ్వాలని కోరారు. ప్రధానంగా పట్టణంలోని వేసుకొని గుట్ట అర్బన్ కాలనీ మాదాపూర్ రోడ్డు కాలనీ నక్కల గుట్ట కాలనీ అన్నమయ్య గుట్ట బీసీ కాలనీ లలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలి ఇచ్చి వదిలేసినారు పట్టాలు తీసుకున్నవారు అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్నారు కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి పుల్ల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలము లను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు లేదా కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంతు, ఎస్ దేవదాస్ రామిల్ల రాంబాబు, పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా, సాంబార్ మహేష్, అందే రామయ్య, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే ఛాంపియన్‌కు గులాం అహ్మద్ ఆత్మీయ సన్మానం




**సూర్య కరీంనగర్ టౌన్**

జాతీయస్థాయి గ్రాండ్ కరాటే, తైక్వాండో, కుంగ్ ఫు ఛాంపియన్షిప్ విజేత అర్మాన్ ఖాన్‌ను ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం పార్టీ కార్యాలయం లో ఆత్మీయంగా సన్మానించారు. ఈనెల14,15వ తేదీల్లో హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో, కరాటే, కుంగ్ ఫు పోటీలకు 12 రాష్ట్రాల నుంచి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కరీంనగర్ కు చెందిన అర్మాన్ ఖాన్ ఇంటర్నేషనల్ గోజిరాయ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. అండర్ 19విభాగంలో కరాటే టైక్వాండో కుంపు ఈ మూడు వరస పోటీలలో సత్తా చాటి నేషనల్ ఛాంపియన్షిప్ ను సాధించారు. ఇంటర్నేషనల్ గోజీరాయ్ కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ అన్వర్ ఖాన్ ఆధ్వర్యంలో అర్మాన్ ఖాన్ విజయం సాధించడం కరీంనగర్ జిల్లా యువకుడు జాతీయస్థాయి ఛాంపియన్గా నిలవడం సంతోష కరమన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని దేశ కీర్తిని ప్రపంచంలో చాటాలని గులామ్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అర్మాన్ ఖాన్ ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా ఆర్థిక సాయం అందించి ప్రోత్సాహకం అందించాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కి గులాం అహ్మద్ విజ్ఞప్తి చేశారు. అర్మాన్ ఖాన్ కరీంనగర్ జిల్లా క్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసిన నేపథ్యంలో అతడి ఆదర్శప్రాయమైన ప్రతిభకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని కోరారు. అర్మాన్ ఖాన్ అంశాన్ని తమ పార్టీ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వప రమైన సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన అర్మాన్ ఖాన్ కు నిర్వాహకులైన ప్రముఖ సినీ డైరెక్టర్, నటుడు డి. కార్తీక్ కంటేష్ మాష్టర్, మరో డైరెక్టర్ విజయ్ చేతుల మీదుగా గ్రాండ్ ఛాంపియన్షిప్ అందుకొని, 10వేల నగదు ప్రశంసా పత్రాన్ని సైతం తీసుకున్నారని చెప్పారు. కోచ్ అన్వర్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈకార్యక్రమంలో కోచ్ అక్బర్ ఖాన్, ఫైమిద ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఉద్యోగం పట్ల శ్రద్ధ వహించాలి



**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు ఉద్యోగం పట్ల శ్రద్ధ వహించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ నందు సింగరేణి స్థాయి 55 వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 09వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించ బడతాయి. ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథిలుగా ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య, ప్రోగ్రాం కన్వీనర్ జనరల్ మేనేజర్, సెంట్రల్ వర్క్ షాప్(ఇ&ఎం) దామోదర్ రావు, కమిటీ సభ్యులు కార్పొరేట్ ఎస్ఈ వి.నరేంద్ర కుమార్, ఎస్టిపిపి ఎస్ఇ పి.అప్పరావ్, ఆర్కెపి మెడికల్ సూపరింటెండెంట్ పి.రాజ్ కుమార్, ఫోర్ మెన్ నాగ సాయి సందీప్, కోదండరాం, మదన్ గోపాల్, టి.సత్యనారాయణ హాజరైనారు. మానవ తప్పిదాల వల్ల మాత్రమే ప్రమాదాలు జరుగుతాయని, అలసత్వం, నిర్లక్ష్యం, వీడి చేస్తున్న పని పట్ల శ్రద్ధ పెట్టి పని చేయాలని ప్రోగ్రాం కన్వీనర్ జనరల్ మేనేజర్, సెంట్రల్ వర్క్ షాప్ (ఇ&ఎం) దామోదర్ రావు అన్నారు. ఇంటి వద్ద నుండే రక్షణను పాటించాలని వారు అన్నారు. గత సంవత్సరం సేఫ్టీ కమిటీ కి వచ్చిన బహుమతిని అందించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, రీజినల్ రక్షణ అధికారి అశోక్ కుమార్, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, సేఫ్టీ కమిటీ సభ్యులు, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ నారాయణ, వర్క్ షాప్ లో పని చేస్తున్న ఇతర అధికారులు, ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు ఎండోమెంట్ అధికారుల విచారణ

**సూర్య మంథని**

మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గురువారం ఎండో మెంట్ అధికారుల విచారణ జరుగుతుందని కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీనారా యణ స్వామి దేవా లయం ఆదాయం, వ్యయాలు, భూములు, ఆభరణాలు గురించి స్థానిక దేవాలయ పూజారి తిరునగిరి ప్రసాద్ నిర్లక్ష్యంగా వ్యవహరించ డంతో పాటు భక్తుల మనోభా వాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, గురువారం విచారణ కోసం అధికారులు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై మంథని పోలీస్ స్టేషన్లో సైతం సమా చారం ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విచారణ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పురోహితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

**- జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ**

**సూర్య, రాయికల్**




రాయికల్ మండలంలోని అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాయికల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల గురించి, ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి,ఆదర్శ బోధనా పద్ధతుల గురించి చర్చించారు. బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని,అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనతో పాటు,పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని,విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని,ప్రణాళికల ఆధారంగా బోధించాలని, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సకాలంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మామిడాల శ్రీనివాస్,జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్,మండల రిసోర్స్ పర్సన్ ఉషకోల రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పభుత్వ విప్ 'ఆది' చొరవతో 3 ఎల్ఓసిల మంజూరు

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురుకి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి తెలియజేయగానే, తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మన్సూర్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు, వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన జె. శ్రీకాంత్‌కు 1 లక్ష 10 వేలు, సిరిసిల్ల పట్టడానికి చెందిన చెందిన లక్ష్మి బాయ్‌కి 1 లక్షల రూపాయలు మంజూరి చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డుకు చెందిన జే. రమాదేవి/కృష్ణమూర్తిలకు 60 వేల రూపా యల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వార్డు కౌన్సిలర్ నేరెళ్ల శైలజ శ్రీకాంత్‌లు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని నేరెళ్ల శైలజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 9వ రోజుకు చేరిన నిరవధిక సర్వ శిక్ష అభినయ్ ఉద్యోగుల సమ్మె

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమను పర్మినెంట్ చేయాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. నిన్నటి రోజు ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్ఏ దీక్షల శిబిరంలో పాల్గొన్న హైమావతి అనే ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందగా వారికి సిరిసిల్ల ఎస్ఎస్ఏ యూనిట్ ప్రాగాడ సనుభూతిని వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రగుడు అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి పర్మినెంట్ చేయాలని వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.